సంపుటి: 1 సంచిక: 340 వార్త వేదిక సూర్య గురువారం, 7 మే, 2026



## ప్రభుత్వ భద్రతా సలహాదారుగా శివధర్‌రెడ్డి బాధ్యతల స్వీకారం

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే6:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ భద్రతా సలహాదారుగా రిటైర్డ్ ఐపిఎస్ అధికారి, మాజీ డిజిపి బి. శివధర్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. బంజారాహిల్స్‌లోని ఇంటిగ్రేటెడ్ కమాండ్ అండ్ కంట్రోల్ సెంటర్ లోని 8 వ ఫ్లోర్ లో ఈ బాధ్యతలను చేపట్టారు. శివధర్ రెడ్డి ని నియమిస్తూ ప్రభుత్వం ఇటీవల ఉత్తర్వులు జారీ చేసిన విషయం తెలిసిందే. రాష్ట్రంలో శాంతిభద్రతల పరిరక్షణ, అంతర్గత భద్రత, నేర నియంత్రణ, మాదకద్రవ్యాల (నార్కోటిక్స్) నిర్మూలన మరియు రహదారి భద్రత వంటి కీలక అంశాల్లో ఆయన తన అనుభవాలతో సాఫీగా కొనసాగేందుకు సహకరించనున్నారు. ఐపిఎస్ అధికారిగా 32 సంవత్సరాల సుదీర్ఘ అనుభవం ముఖ్యంగా, అంతర్గత భద్రత, మావోయిస్టులను జనజీవన స్రవంతిలో చేర్చే కార్యకలాపాలలో క్షేత్రస్థాయిలో విశేష సేవలందించారు. గతంలో ఇంటిలిజెన్స్ విభాగంతో పాటు పలు కీలక శాఖల్లో సమర్థవంతంగా పనిచేసిన అనుభవం ఉంది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం శివధర్ రెడ్డి రాజ్‌భవన్‌లో రాష్ట్ర గవర్నర్ర్ శివప్రతాప్ శుక్లాను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు గవర్నర్ శుభాకాంక్షలు తెలిపారు. పదవి బాధ్యతలు స్వీకరించిన అనంతరం బి.శివధర్ రెడ్డిని ఆయన కార్యాలయంలో పలువురు ఐపిఎస్ అధికారులు కలిసి అభినందనలు తెలిపారు. హైదరాబాద్ సిపి వి.సి. సజ్జనార్, ఇంటెలిజెన్స్ అడిషనల్ డిజిపి శ్రీ విజయ్ కుమార్, మల్కాజిగిరి సిపి శ్రీమతి బి. సుమతి, ఐ జి పి (పీ అండ్ ఎల్) గజరావు భూపాల్‌తో పాటు ఇతర ఉన్నతాధికారులు ఉన్నారు. ఈ కార్యక్రమంలో హోం శాఖ, పోలీసు విభాగానికి చెందిన పలువురు అధికారులు పాల్గొన్నారు.

## పోకిరీల ఆటకట్టించేందుకు.. సీపీ సీక్రెట్ ఆపరేషన్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే6:

ఆమె ఓ పోలీస్ ఉన్నతాధికారి. ఆకతాయిల ఆగడాలను అరికట్టేందుకు స్వయంగా తానే రంగంలోకి దిగింది. ఆవిడే మల్కాజిగిరి పోలీస్ కమిషనర్ బి.సుమతి. ఇటీవలే మల్కాజిగిరి సీపీగా బాధ్యతలు చేపట్టిన ఆమె బుధవారం అర్ధరాత్రి కీలక ఆపరేషన్ చేపట్టి సీపీగా కాకుండా సగటు మహిళగా బస్టాండ్‌లో ఒంటిరిగా నిలబడింది. దీంతో అక్కడ ఉన్నది సీపీ సుమతి అని తెలియక సుమారు 40 మంది పోకిరీలు ఆమె చుట్టూ చేరి రకరకాల ప్రశ్నలతో వేధించారు. ఇందులో ఎక్కువ మంది విద్యార్థులే ఉండటం గమనార్హం. ఈ క్రమంలో సీపీ సాధారణ మహిళలు పడే ఇబ్బందులను తాను ఎదుర్కొన్నారు. ఆ తర్వాత అక్కడికి చేరుకున్న పోలీసులు పలువురిని అదుపులోకి తీసుకొని కౌన్సెలింగ్ ఇచ్చారు.

## కాల్వలనాగరం రిజర్వ్ ఫారెస్ట్ భూములపై సుప్రీం కీలక తీర్పు

న్యూఢిల్లీ, (వార్త వేదిక సూర్య) మే6:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పినపాక మండ లం కాల్వలనాగరంలోని రిజర్వ్ ఫారెస్ట్ భూము లపై సుప్రీంకోర్టు కీలక తీర్పు వెలువరించింది. 600 ఎకరాల భూమిపై దాఖలైన పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం బుధవారం కొట్టివేసింది. రెవెన్యూ రికార్డులు కేవలం పన్ను ల వసూలుకే అని స్పష్టం చేసింది. అవి యాజమాన్య హక్కులను కల్పించవని పేర్కొంది. ఈ వ్యవహారంలో గతంలో హైకోర్టు డివి జన్ బెంచ్ ఇచ్చిన తీర్పును జస్టిస్ ఎస్.వి.ఎన్. భట్టి ధర్మాసనం సమర్థించింది. సర్వే నంబర్ 81 లోని 600 ఎకరాల భూమిని అటవీ భూమిగా గుర్తిస్తూ గతంలో జారీ చేసిన ఉత్తర్వులు యథా తథమని స్పష్టం చేసింది. దాంతో 1950 నాటి నిజాం కాలపు ఫారెస్ట్ గెజిట్ నోటిఫికేషన్‌ను సవాలు చేసిన అప్పీలుదారులకు చుక్కెదురు అయింది. పట్టా సర్టిఫికేట్ లేకుండా కేవలం పహాణీ లు, ,సైల్ పట్టీల ఆధారంగా యాజమాన్య హక్కులు రావని ఈ సందర్భంగా సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. రెవెన్యూ రికార్డులు కేవలం పన్నుల అవసరాల కోసం మాత్రమేనని వెల్లడించింది. అప్పీ లుదారులు తమ 'లకెయిమ్‌ను నిరూపించే అసలు డాక్యుమెం ట్లు సమర్పించ లేదని సుప్రీంకోర్టు ధర్మాసనం ఈ సందర్భంగా పేర్కొంది. ఈ భూములపై దశాబ్దాలగా సాగుతున్న న్యాయ పోరా టానికి సుప్రీంకోర్టు తీర్పుతో తెరదించినట్లు అయింది.

## రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం

అమరావతి, (వార్త వేదిక సూర్య) మే6:

రాష్ట్రంలో భారీ పెట్టుబడులకు 17వ రాష్ట్రస్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక బోర్డు ఆమోదం తెలిపింది. సచివాలయంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధ్యక్షతన 17వ ఎసఐపీబీ సమావేశం జరిగింది. ఈ సమావేశంలో రూ.2 లక్షల కోట్ల పెట్టుబడులకు ఆమోదం లభించింది. ఈ ప్రాజెక్టులు 39 వేల మందికి ఉద్యోగావకాశాలు కల్పించనున్నాయి. విశాఖపట్నంలో రిలయన్స్ సంస్థ రూ.1 లక్ష కోట్లతో భారీ డేటా సెంటర్‌ను ఏర్పాటు చేయనుంది. సత్యసాయి జిల్లాలో రూ.51 వేల కోట్లతో సోలార్ పవర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేయడానికి గ్రీన్ సిగ్నల్ లభించింది. కడపలో అదానీ సంస్థ రూ.12 వేల కోట్లతో హైడ్రో ఎనర్జీ పంప్డ్ స్టోరేజ్ ప్రాజెక్టును చేపట్టనుంది. తిరుపతిలో రాయల్ ఎన్‌ఫీల్డ్ సంస్థ రూ.2,500 కోట్లతో మోటర్ సైకిల్ తయారీ పరిశ్రమను స్థాపించనుంది. ఈ ప్రాజెక్టులకు నిర్దేశిత గడువుకు ముందే అనుమతులతో ఓ బ్రాండ్ సృష్టిద్దామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు.

### మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా పంటలకు ధరలు

మార్కెట్ డిమాండ్‌కు అనుగుణంగా రైతులు పండించే పంటలకు ధరలు వచ్చేలా చూడాలని ఉన్నతాధికారులకు సీఎం చంద్రబాబు దిశానిర్దేశం చేశారు. ట్రేసబిలిటీ, సర్టిఫికేషన్ విధానం ద్వారా పంటలకు మెరుగైన ధర లభించే అవకాశం ఉంటుందని ఆయన సూచించారు. బుధవారం సచివాలయంలో రాష్ట్రంలో ధాన్యం, అరటి, పొగాకు, ఆయిల్ పామ్ కొనుగోళ్లపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది 42.06 లక్షల మెట్రిక్ టన్నుల మొక్కజొన్న ఉత్పత్తి వస్తుందని ఈ సందర్భంగా సీఎం చంద్రబాబుకు అధికారులు వివరించారు.

# విజయ్ ప్రమాణం వాయిదా

(మొదటి పేజీ తరువాయి)

రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను బుధవారం మధ్యాహ్నం 3.30 గంటలకు రాజ్‌భవన్‌లో కలుసుకున్నారు. ప్రభుత్వం ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. కాగా, తమిళనాడు కొత్త ముఖ్యమంత్రిగా ఈనెల 7వ తేదీన విజయ్ ప్రమాణస్వీకారం చేయడానికి ఏర్పాట్లు కూడా చేసుకున్నారు.. మంచి ముహూర్తం కావడంతో ఉదయం 10 గంటల నుంచి 11.15 గంటల మధ్య విజయ్ ప్రమాణస్వీకారం చేయనున్నారు. ఇందుకోసం చెన్నైలోని జవహర్‌లాల్ నెహ్రూ స్టేడియంలో పూర్తి స్థాయి ఏర్పాట్లు చేస్తున్నారు. సుమారు 5,000 సీట్ల సామర్థ్యం ఉన్న ఈ స్టేడియంలో ఏర్పాట్లు పూర్తి చేసి ఉదయం గురువారం 6 గంటల కల్లా సిద్ధం చేయనున్నట్టు టీవీకే వర్గాలు చెబుతున్నారు. ప్రభుత్వ ప్రమాణ స్వీకార కార్యక్రమం కావడంతో స్టేడియం వద్ద పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు.

### తమిళనాడు అసెంబ్లీ రద్దు

తమిళనాడులో టీవీకే ప్రభుత్వం ఏర్పాటుపై ఓవైపు సస్పెన్స్ కొనసాగుతుండగా, మరోవైపు తమిళనాడు 16వ శాసనసభ (2021'26)ను గవర్నర్ రాజేంద్ర ఆర్లేకర్ బుధవారంనాడు రద్దు చేశారు. ఈనెల 5 నుంచి ఈ నిర్ణయం అమల్లోకి వచ్చినట్టు రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. బలనిరూపణకు అవసరమైన మద్దతు లేఖలు అందించని కారణంగా విజయ్ పార్టీని కూడా గవర్నర్ ప్రభుత్వం ఏర్పాటుకు ఆహ్వానించ లేదు. దీంతో నేటి విజయ్ ప్రమాణం రద్దయ్యింది. మరోవైపు డిఎంకె పార్టీలు అనూహ్యంగా రంగంలోకి దిగాయి. కలసి ప్రభుత్వం ఏర్పాటు చేసేందుకు చర్చలు మొదలు పెట్టినట్లు సమాచారం. దీంతో వారి బలం 120కి ఉన్నట్లుగా సామాచరం. ఇందులో కాంగ్రెస్, బిజెపిలను దూరం పెట్టాలని నిర్ణయించినట్లుగా తెలుస్తోంది. మరోవైపు ఈనెల 7న ప్రభుత్వం ఏర్పాటు చేయాలని విజయ్ సారథ్యంలోని టీవీకే ఆలోచనగా ఉంది. ఇందుకు ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి. అయితే తాజా పరిణామాల నేపథ్యంలో ప్రమాణస్వీకారం మరింత జాప్యమయ్యే అవకాశం ఉంది. తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసేందుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను విజయ్ కలిశారు. కాంగ్రెస్ ఇచ్చిన మద్దతుతో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి అనుమ



తి కోరారు. అయితే విజయ్ చూపిన సంఖ్యాబలంతో గవర్నర్ సంతృప్తి చెందలేదు. ప్రభుత్వం ఏర్పాటు టీవీకేకు తగినంత సంఖ్యాబలం లేదని భావించిన గవర్నర్ 118 మంది సభ్యులు సమకూరిన తర్వాత రావాలని సూచించినట్టు రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. ఎన్నికల్లో టీవీకే 108 చోట్ల గెలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 118 మంది సభ్యుల బలం సంపాదించలేకపోయింది. డీఎంకేతో పొత్తులో భాగంగా 5 సీట్లు గెలిచిన కాంగ్రెస్ పార్టీ విజయ్‌కు మద్దతు ప్రకటించింది. విజయ్ గెలిచిన రెండు సీట్లలో ఒక సీటును మినహాయిస్తే టీవీకే సంఖ్యాబలం 112కు చేరుకుంది. దీంతో మరో ఆరుగురి మద్దతు టీవీకేకు అవసరమైంది. ప్రస్తుతం టీవీకేకు ఎవరు మద్దతు ఇవ్వనున్నారనే దానిపై సస్పెన్స్ కొనసాగుతోంది. విజయ్‌కు మద్దతిచ్చే అవకాశాలను అన్నాడీఎంకే బుధవారంనాడు నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. ఎడప్పాడి పళనిస్వామి నివాసంలో పార్టీ ఎమ్మెల్యేలు సమావేశమై టీవీకేకు సపోర్ట్ ఇవ్వరాదని నిర్ణయించారు. డీఎంకే భాగస్వామ్య పార్టీ అయిన వీసీకే మద్దతును టీవీకే కోరినప్పటికీ ఆ పార్టీ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకో



లేదు. వీసీకేకు ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నారు. టీవీకే ఆహ్వానం అందినప్పటికీ డీఎంకే భాగస్వాములుగా ఉన్న వామపక్షాలు, ఇండియన్ యనియన్ ముస్లిం లిగ్ పార్టీలు టీవీకేకు సపోర్ట్ నిరాకరించాయి. ఈ పార్టీల నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలు డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్‌ను కలుసున్నారు. అనంతరం డీఎంకేకు తమ మద్దతు కొనసాగుతుందని ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన ఆరుగురు ఎమ్మెల్యేల బలాన్ని టీఎంసీ ఎలా కూడగట్టనుందనేది సస్పెన్స్‌గా మారింది. ఈనెల 7న ప్రభుత్వం ఏర్పాటు చేయాలని విజ య్ సారథ్యంలోని టీవీకే ఆలోచనగా ఉంది. ఇందుకు ఏర్పాట్లు కూడా జరుగుతున్నాయి. అయితే తాజా పరి ణామాల నేపథ్యంలో ప్రమాణస్వీకారం మరింత జాప్య మయ్యే అవకాశం ఉంది. తదుపరి ప్రభుత్వాన్ని ఏర్పా టు చేసేందుకు గవర్నర్ రాజేంద్ర విశ్వనాథ్ ఆర్లేకర్‌ను విజయ్ కలిశారు. కాంగ్రెస్ ఇచ్చిన మద్దతుతో ప్రభు త్వాన్ని ఏర్పాటు చేయడానికి అనుమతి కోరారు. అయి తే విజయ్ చూపిన సంఖ్యాబలంతో గవర్నర్ సంతృప్తి చెందలేదు. ప్రభుత్వం ఏర్పాటు టీవీకేకు తగినంత సంఖ్యాబలం లేదని భావించిన గవర్నర్ 118 మంది సభ్యులు సమకూరిన తర్వాత రావాలని సూచించినట్టు రాజ్‌భవన్ వర్గాలు తెలిపాయి. ఈ ఎన్నికల్లో టీవీకే 108 చోట్ల గెలిచింది. అయితే ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన 118 మంది సభ్యుల బలం సంపాదించలేకపోయింది. డీఎంకేతో పొత్తులో భాగంగా 5 సీట్లు గెలిచిన కాంగ్రెస్ పార్టీ విజయ్‌కు మద్దతు ప్రకటించింది. విజయ్ గెలిచిన రెండు సీట్లలో ఒక సీటును మినహాయిస్తే టీవీకే సంఖ్యాబలం 112కు చేరుకుంది. దీంతో మరో ఆరుగురి మద్దతు టీవీకేకు అవసరమైంది.

### మద్దతుకు అన్నాడీఎంకే నో..

ప్రస్తుతం టీవీకేకు ఎవరు మద్దతు ఇవ్వనున్నారనే దానిపై సస్పెన్స్ కొనసాగుతోంది. విజయ్‌కు మద్దతిచ్చే అవకాశాలను అన్నాడీఎంకే బుధవారం నాడు నిర్ద్వంద్వంగా తోసిపుచ్చింది. ఎడప్పాడి పళనిస్వామి నివాసంలో పార్టీ ఎమ్మెల్యేలు సమావేశమై టీవీకేకు సపోర్ట్ ఇవ్వరాదని నిర్ణయించారు. డీఎంకే భాగస్వామ్య పార్టీ అయిన వీసీకే మద్దతును టీవీకే కోరినప్పటికీ ఆ పార్టీ ఇంకా ఎలాంటి నిర్ణయం తీసుకోలేదు. వీసీకేకు ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నారు. టీవీకే ఆహ్వానం అందినప్పటికీ డీఎంకే భాగస్వాములుగా ఉన్న వామపక్షాలు, ఇండియన్ యూనియన్ ముస్లిం లిగ్ పార్టీలు టీవీకేకు సపోర్ట్ నిరాకరించాయి. ఈ పార్టీల నుంచి ఎన్నికైన ఎమ్మెల్యేలు డీఎంకే అధ్యక్షుడు ఎంకే స్టాలిన్‌ను కలుసున్నారు. అనంతరం డీఎంకేకు తమ మద్దతు కొనసాగుతుందని ప్రకటించారు. ఈ నేపథ్యంలో ప్రభుత్వం ఏర్పాటుకు అవసరమైన ఆరుగురు ఎమ్మెల్యేల బలాన్ని టీఎంసీ ఎలా కూడగట్టనుందనేది సస్పెన్స్‌గా మారింది.

## ప్రైవేట్ స్కూళ్ల ఫీజుల దోపిడీ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే6:

ప్రైవేట్ స్కూళ్ల ఫీజు దోపిడీపై ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు కవిత ప్రశ్నించారు. విద్య ద్వారానే సమానత్వం, స్వేచ్ఛ సాధ్యమని కవిత అన్నారు. 'నాణ్యమైన విద్య ' ఫీజుల నియంత్రణ'పై ఆమె రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించి మాట్లాడారు. ఉచిత విద్య, వైద్యం ప్రభుత్వాల భాద్యతేనని నమ్మిన ప్రభుత్వాలు ఉండాలన్నారు. ఫీజులు ఎంత పెంచినా నిమ్మకు నీరెత్తినట్లు ఉంటామంటే కుదరదని చెప్పారు. ఇప్పుడున్న చాలా విద్యాసంస్థలు వ్యాపార ధోరణితో ఉన్నవేపపి, వాటిలో రాజకీయ నాయకులకు సంబంధించినవే ఎక్కువగా ఉన్నాయన్నారు. . రాజకీయ నాయకులకు విద్యాసంస్థలు ఉండటమనేది సరైనదేనా మనం ఆలోచించాలి. అదే విధంగా ఫీజుల దోపిడీకి ఇప్పుడే పరిష్కారం కావాలని అన్నారు. తెలంగాణ వచ్చాక ఫీజుల నియంత్రణ కోసం బీఆరఎస్ ప్రభుత్వం తిరుపతిరావు కమిషన్ వేసింది. ఆ కమిషన్ అధ్యయనం చేసి రిపోర్టు కూడా ఇచ్చింది. కానీ ఫీజు రీయింబర్స్‌మెంట్ విషయంలో బీఆరఎస్ సర్కార్ ఒక్క అడుగు కూడా ముందుకు వేయలేదు. గురుకులాలు ఏర్పాటు చేశామని.. ప్రైవేటు విద్యాసంస్థల దోపిడీని పట్టించుకోబోమంటే కుదరదు. మన రాష్ట్రంలో 64 లక్షల మంది విద్యార్థులు ఉంటే 65 నుంచి 75 శాతం వరకు ప్రైవేటు స్కూళ్లలోనే చదువుతున్నారు. ఈ ప్రభుత్వం కచ్చితంగా కార్పొరేట్ స్కూళ్ల దోపిడీని నియంత్రించాలి. ఇందుకు సంబంధించిన జీవోను తక్షణమే ఇవ్వాలి. గతేడాదితో పోలిస్తే ఒక్క రూపాయి కూడా ఫీజు పెంచకుండా చర్యలు తీసుకోవాలి. ఈ ముఖ్యమంత్రి ప్రైవేట్ స్కూల్ ఓపెనింగ్‌లకు వెళ్తూ ఏం సందేశం ఇస్తున్నట్లు? ప్రైవేట్ విద్యాసంస్థలను దోపిడీని ముఖ్యమంత్రే ప్రోత్సహిస్తున్నట్లా అని కవిత ప్రశ్నించారు.

## జూన్ 8న చేప ప్రసాదం పంపిణీ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే6:

ఆస్తమా వ్యాధిగ్రస్తులకు అందించే చేప ప్రసాదం పంపిణీ జూన్ 8న ప్రారంభించనున్నట్లు బత్తిని కుటుంబ సభ్యులు ప్రకటించారు. ఉబ్బసం, శ్వాస కోస వ్యాధులను వివారించేందుకు ఉచితంగా అందించే చేప ప్రసాదం పంపిణీకి ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. మృగశిర కార్తె సందర్భంగా హైదరాబాద్ లోని నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ లో చేప ప్రసాదం పంపిణీ ఉంటుందని బత్తిని మృగశిర ట్రస్టు నిర్వాహకులు, దివంగత బత్తిని హరినాథ్ కొడుకు అమర్నాథ్ గౌడ్ తెలిపారు. జూన్ 8వ తేదీన తమ కుటుంబ సభ్యులు చేప ప్రసాదం సేవించిన తర్వాత సాయంత్రం నాంపల్లిలోని ఎగ్జిబిషన్ మైదానానికి తరలించనున్నట్లు తెలిపారు. ముహూర్తం ప్రకారం అదేరోజు రాత్రి 9 గంటలకు చేప ప్రసాదం పంపిణీ చేయనున్నట్టు బత్తిని కుటుంబ సభ్యులు అమర్‌నాథ్ గౌడ్, గౌరీ శంకర్ గౌడ్, అనిరుధ్ గౌడ్, దుర్గా గౌడ్ మంగళవారం తెలిపారు.సుమారు 180 ఏండ్లకు పైగా చేప ప్రసాదం పంపిణీ జరుగుతోందని తెలిపారు.

## ధాన్యం కొనుగోళ్లపై బిఆర్ఎస్ విష ప్రచారం

(మొదటి పేజీ తరువాయి)

దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నాం. ఇందులో భాగంగా 95 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేయాలనేది ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రవ్యాప్తంగా 8,575 కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశాం. ఈ కేంద్రాల ద్వారా ఇప్పటివరకు 17.28 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ప్రభుత్వం సేకరించింది. టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో లేవని తప్పుడు ప్రచారం చేస్తున్నారు. ప్రస్తుతం 2.63 లక్షల టార్పాలిన్లు అందుబాటులో ఉన్నాయి. ప్రస్తుతం అకాల వర్షాలు, తీవ్రమైన ఎండల (హీట్ వేవ్) నుంచి ధాన్యాన్ని, రైతులను రక్షించేందుకు ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దు, ప్రతి గింజనూ ప్రభుత్వమే కొనుగోలు చేస్తుంది' అని మంత్రి ఉత్తమ్ అన్నారు. తడిసిన ధాన్యాన్ని ఏం చేయాలి అనేది కూడా అధికారులకు సూచనలు చేశామని అన్నారు. ప్రతి కొనుగోలు సెంటర్లలో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తున్నామని.. ధాన్యం కొనుగోలుకు సంబంధించి సివిల్ సప్లై భవన్ లో కంట్రోల్ సెంటర్ ఏర్పాటు చేశామని అన్నారు. ప్రతి రోజు వెదర్ అలర్ట్ అన్ని కొనుగోలు సెంటర్లకు



అందిస్తున్నామని..తడిసిన ధాన్యాన్ని కూడా ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని అన్నారు.కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాతనే రాష్ట్రంలో ఎక్కువ కొనుగోలు సెంటర్లను ఏర్పాటు చేశామని... బీఆరఎస్ అధికారంలో ఉన్నప్పుడు కంటే కాంగ్రెస్ హయంలో ఎక్కువ మంది రైతుల నుండి ధాన్యం కొనుగోలు చేస్తున్నామని అన్నారు. ఏ రైతుకు ఇబ్బంది వచ్చిన కంట్రోల్ సెంటర్ కు పిర్యాదు చేయొచ్చని అన్నారు. కేటీఆర్ ధాన్యం కొనుగోలు విషయంలో అవగాహన రహితంగా మాట్లాడుతున్నారని.. బీఆరఎస్ కు ఇప్పటికే ప్రజలు బొంద పెట్టారని మంత్రి ఉత్తమ్ అన్నారు.

# రైతు డిక్లరేషన్ ఓ బోగస్..

(మొదటి పేజీ తరువాయి)

రూ.73 వేల కోట్లు ఇచ్చారని తెలి పారు. కానీ కాంగ్రెస్ వచ్చాక రైతుబంధు సమ యానికి ఇవ్వడం లేదని తెలిపారు. సర్పంచ్ ఎన్నికల ముందు ఓట్ల కోసం ఒక్కసారే రైతు భరోసా ఇచ్చారని అన్నారు.డిక్లరేషన్ అమలుకు రైతులు కాంగ్రెస్ పార్టీ నాయకులను గల్లాపట్టి నిలదీయాలని కేటీఆర్ అన్నారు. రైతన్నలు కాళ్లు పట్టుడు బంద్ చేసి.. కాంగ్రెస్ వాళ్ల కాలర్ పట్టాలని సూచించారు. దండం పెట్టడం కాదు.. కాంగ్రెస్ పార్టీకి పిండం పెట్టండి.. అట్లయితేనే రైతులకు మంచి రోజులు వస్తాయని అన్నారు. తాలు తీస్తే రైతులు నీ తోలు తీస్తారని సీఎం రేవంత్ రెడ్డిని హెచ్చరించారు. మక్కలు కొనకపో తే నీ ప్రభుత్వం వెయ్యి ముక్కలవుతుందని వా ర్నింగ్ ఇచ్చారు.సీఎం రేవంత్‌రెడ్డి రైతుబంధు బంద్ పెట్టి.. రాహుల్‌గాంధీకి కప్పం కడుతు న్నారని కెటిఆర్ విమర్శించారు. కాంగ్రెస్ నేతలు కనపడితే రైతుబంధు ఇంకా ఎప్పుడు ఇస్తారని కాలర్ పట్టుకుని నిలదీయాలని హెచ్చరించారు. రూ. 50వేల కోట్ల రుణమాఫీ చేస్తానని సీఎం చెప్పారని.. కానీ రూ. 12వేల కోట్లు మాత్రమే రుణమాఫీ చేశారని ధ్వజమెత్తారు. ఆయన ఎనుముల రేవంత్‌రెడ్డి కాదు... ఎగవేతల రేవంత్ రెడ్డి అని కేటీఆర్ సెటైర్లు గుప్పించారు. కాంగ్రెస్ నేతలకు రైతన్నల ప్రతాపం చూపించే రోజు దగ్గరలోనే ఉందని హెచ్చరించారు. రేవంత్‌రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యూవల్ సీఎం అని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం రుణమాఫీని ఒక్క ఊరిలోనైనా సంపూర్ణంగా చేసిందని నిరూపిస్తే తాను ఎమ్మెల్యే పదవికి రాజీనామా చేస్తానని సవాల్ చేశారు. ఈ సవాల్‌ను రేవంత్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు స్వీకరిస్తారో చెప్పాలని అన్నారు. సమ్మక్క ' సారలమ్మ జాతరలో రూ.70 కోట్ల విషయంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కొండా సురేఖ, సీతక్క కొట్టుకున్నారని ఎద్దేవా చేశారు. తెలంగాణను దండుపాళ్యం బ్యాచ్‌లా రేవంత్‌రెడ్డి అండ్ కో దోచుకుంటున్నారని ఆరోపించారు. కాళేశ్వరంపై ఇన్నాళ్లు చేసినవి తప్పుడు ఆరోపణలని తేలిపోయిందని.. ఇకపై ఆరోపణలు చేస్తే తగిన సమాధానం చెబుతామని హెచ్చరించారు. మేడిగడ్డను కాంగ్రెస్ నేతలు బాంబులు పెట్టి పేల్చేశారని విమర్శించారు. రేవంత్‌రెడ్డికి ఎమ్మెల్యేల కొనుగోలు తెలుసు... ధాన్యం కొనుగోలు తెలియదని ఎద్దేవా చేశారు. బస్తాల్లో డబ్బులు మోసేది తెలుసు.. యరియా బస్తాలు ఇచ్చేది తెలియదని కేటీఆర్ విమర్శించారు. కేంద్రంలో బడేభాయ్ చెప్పినట్లుగా.. రాష్ట్రంలో చోటేభాయ్ ఆడుతున్నారని సెటైర్లు గుప్పించారు. రాహుల్‌గాంధీ గతంలో వరంగల్ వచ్చి రైతు డిక్లరేషన్ పేరుతో సభ పెట్టారని ప్రస్తావించారు. రాహుల్‌గాంధీ, రేవంత్‌రెడ్డి నాడు మాట్లాడిన స్పీచ్ సభలో ప్రదర్శించామని.. వరంగల్ రైతు డిక్లరేషన్ పేరుతో 34హామిలు ఇచ్చారని గుర్తుచేశారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు అవుతున్నా ఒక్క హామి కూడా ఎందుకు అమలు చేయలేదని ప్రశ్నించారు. రాహుల్ గాంధీ ఇప్పుడు ఎక్కడ ఉన్నారని ప్రశ్నించారు. ఇక్కడ రైతు సదస్సు పెడితే అక్కడ మైగా రైతు మేళా పెట్టారని ఎద్దేవా చేశారు. అన్నదాతలందరికీ రైతు బీమాను ఇవ్వని దుర్మార్గుడు రేవంత్ రెడ్డి అని మాజీ మంత్రి కేటీఆర్ ఆగ్రహించారు.

### రైతులు ధైర్యం కోల్పోవద్దు

రైతులు కాంగ్రెస్ నయవంచనకు బలికావద్దని.. గుండె ధైర్యం కోల్పోయి ఆత్మహత్యలు చేసుకోవద్దని రైతు సోదరులకు బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విజ్ఞప్తి చేశారు. రైతులకు మళ్లీ మంచి రోజులు వస్తాయని తెలిపారు. రెండేళ్లలో రాబంధు రాజ్యం పోయి.. రైతుబంధు కేసీఆర్ రాజ్యం వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రైతు సంగ్రామ సదస్సులో రైతుల పక్షాన నాలుగు తీర్మానాలు చేస్తున్నామని ప్రకటించారు. కాంగ్రెస్ రాబంధు పాలనలో వెయ్యి మందికిపైగా రైతులు చనిపోయారని.. రోడ్డున పడ్డ ఒక్కో రైతు కుటుంబానికి రూ.10లక్షల పరిహారం ఇచ్చి ఆదుకోవాలన్నారు. రైతు సంగ్రామ సదస్సులో చేసిన తీర్మానాలను కాంగ్రెస్ ప్రభుత్వానికి పంపిస్తున్నామని కేటీఆర్ తెలిపారు.సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి కాదు.. ఎగవేతల రేవంత్ రెడ్డి అని బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ విమర్శించారు. వరంగల్ వచ్చి భద్రకాళి అమ్మవారి విద ఒట్టుపెట్టి రుణమాఫీ చేస్తానని అన్నాడని గుర్తుచేశారు. రేవంత్ రెడ్డికి దమ్ముంటే ఏ ఊరికైనా వెళ్లి అడుగుదాం.. ఒక్క ఊరిలోనైనా రైతులందరికీ రుణమాఫీ జరిగిందంటే రాజీనామా చేస్తానని సవాలు విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో రుణమాఫీ చారానా.. టోపీ బారానా అని కేటీఆర్ ఎద్దేవా చేశారు. రుణమాఫీ పూర్తికాక రైతులు పురుగుల మందు తాగారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో అన్నీ దందాలు, కమిషన్లు, కొట్లాటలే అని విమర్శించారు. రేవంత్ రెడ్డి 69సార్లు ఢిల్లీకి వెళ్లాడని.. కానీ 69 పైసలు కూడా తేలేదని కేటీఆర్ విమర్శించారు. రేవంత్ రెడ్డి రెగ్యులర్ సీఎం కాదని.. రెన్యువల్ సీఎం అని ఎద్దేవా చేశారు. ఢిల్లీకి వెళ్లి రేవంత్ రెడ్డి కప్పం కడుతున్నాడని తెలిపారు. రాష్ట్రంలో రాహుల్ బంధు నడుస్తుందని అన్నారు. కాంగ్రెస్ పాలనలో రైతులు, ప్రజల గురించి పట్టించుకునే వాళ్లే లేరని అన్నారు. రైతులకు ఇవ్వడానికి పైసలు లేవు.. కానీ రాహుల్ గాంధీకి మాత్రం మటలు పంపిస్తున్నాడని అన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రైతులను నంబర్‌వన్ స్థానంలో నిలిపారని కేటీఆర్ గుర్తుచేశారు. ఆగమైన తెలంగాణను బాగుచేసింది బీఆరఎస్ అని తెలిపారు. రైతు ప్రగతికి కేసీఆర్ అద్భుతమైన పథకాలు తీసుకొచ్చారని పేర్కొన్నారు. కేసీఆర్ కంటే రైతును బాగా చూసుకున్న నాయకుడు దేశంలోనే లేడని స్పష్టం చేశారు. కేసీఆర్ నాయకత్వంలో రైతు ప్రగతికి విప్లవం సృష్టించామని అన్నారు. పదేళ్లలో రైతులకు రూ.5లక్షల కోట్లు ఖర్చుపెట్టిన నాయకుడు కేసీఆర్ అని తెలిపారు. కేసీఆర్ హయాంలో సాగు పెరిగి వరంగల్‌లో భూముల రేట్లు పెరిగాయని అన్నారు. కానీ కాంగ్రెస్ వచ్చాక భూముల ధరలు పడిపోయాయని అన్నారు. ధాన్యం కొనుగోలు కోసం వానల్లో, ఎండల్లో రైతులు పడిగాపులు కాస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్సెట్టిపేట కొనుగోలు కేంద్రంలో గోడ కూలి నలుగురు రైతులు చనిపోయారని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో మళ్లీ వెనుకటి రోజులు వస్తున్నాయని వాపోయారు.

# రాజేంద్రనగర్‌లో నీటి సమస్యపై పాదయాత్ర

### 15న పట్లోళ్ల కార్తిక్ రెడ్డి పర్యటన

మైలర్ దేవ్ పల్లి,మే 06 ( వార్త వేదిక సూర్య ) :
రాజేంద్రనగర్ సర్కిల్‌లో నెలకొన్న తీవ్ర నీటి ఎద్దడిని అరికట్టేందుకు, ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకునేందుకు బీఆర్ఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ పట్లోళ్ల కార్తిక్ రెడ్డి ఈ నెల 15వ తేదీన పాదయాత్ర చేపట్టనున్నారు . హైదర్ షాకోట్, బండ్లగూడ, కిస్మత్పూర్ డివిజన్లలో సాయంత్రం 4 గంటలకు ప్రారంభమయ్యే ఈ పాదయాత్రలో ప్రజల నీటి కష్టాలను తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకునే దిశగా కార్యక్రమం కొనసాగనుంది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ రాజేంద్రనగర్ సర్కిల్ అధ్యక్షుడు రావుల కోళ్ల నాగరాజ్ అధ్యక్షతన పార్టీ నాయకులు కరపత్రాలు, వాల్ పోస్టర్లు విడుదల చేశారు.ఈ సందర్భంగా నాగరాజ్ మాట్లాడుతూ, రాజేంద్రనగర్ సర్కిల్‌లో నెలకొన్న నీటి



సమస్య కాంగ్రెస్ ప్రభుత్వ అసమర్థతకు నిదర్శనమని విమర్శించారు. ప్రజలకు కనీస తాగునీరు కూడా అందించలేక ప్రభుత్వం, జలమండలి అధికారులు పూర్తిగా విఫలమయ్యారని ఆరోపించారు. నీటి కోసం ప్రజలు గంటల తరబడి బిందెలతో ఎదురుచూడాల్సిన పరిస్థితి ఏర్పడిందని, వారానికి ఒకసారి కూడా సరైన సరఫరా జరగడం లేదని అన్నారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం విస్మరించిందని మండిపడ్డారు. తెలంగాణ ఏర్పాటుకు ముందు ఉన్న నీటి కష్టాలు మళ్లీ కనిపిస్తున్నాయని, ఇది బాధాకరమని అన్నారు. గతంలో కేసీఆర్ నాయకత్వంలో మిషన్ భగీరథ ద్వారా ఇంటింటికీ నీటి సరఫరా లక్ష్యంగా పనిచేసినట్లు పేర్కొన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించకపోతే ప్రజలతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళనలు, ధర్నాలు చేపడతామని హెచ్చరించారు. ప్రజల సమస్యలు పరిష్కరించలేని ప్రభుత్వం అధికారంలో కొనసాగే నైతిక హక్కు కోల్పోతుందని పేర్కొన్నారు. ఈ నెల 15న జరిగే పాదయాత్రలో ప్రజలందరూ పాల్గొని నీటి సమస్యపై తమ గళాన్ని వినిపించాలని నాగరాజ్ విజ్ఞప్తి చేశారు.



## డొక్కలేశ్వరి మాత ఆలయం వార్షికోత్సవంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

సికింద్రాబాద్, మే 06(వార్త వేదిక సూర్య)
శివాజినగర్ డొక్కలేశ్వరి మాత ఆలయంలో ఘనంగా వార్షికోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ఆ యొక్క మాత దేవి ఆశీస్సులు ఎల్లపుడూ తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికి ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు ఉన్నారు

## సబితమ్మకు ఆమె నివాసంలో జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాటేడాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్

మైలర్ దేవ్ పల్లి, మే 06 ( వార్త వేదిక సూర్య ) :





రంగారెడ్డి జిల్లా రాజకీయాల్లో కీలక నేత, మహేశ్వరం ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ శాసనసభాపక్ష డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పి. సబితా ఇంద్రారెడ్డి జన్మదినాన్ని పురస్కరించుకుని, నియోజకవర్గ బీఆర్ఎస్ నాయకులు ఆమెకు ఘనంగా శుభాకాంక్షలు తెలిపారు. రాజేంద్రనగర్ సర్కిల్ బీఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ సుభాష్ రెడ్డి ఆధ్వర్యంలో పార్టీ కీలక నాయకులు, కార్యకర్తలు సబితా ఇంద్రారెడ్డి నివాసానికి చేరుకుని ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆమెకు జన్మదిన శుభాకాంక్షలు తెలుపుతూ, నిండు నూరేళ్లు ఆరోగ్యంగా, ఆనందంగా ఉండి ప్రజాసేవలో మరిన్ని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా కాటేదాన్ డివిజన్ అధ్యక్షులు ఎస్. వెంకటేష్ మాట్లాడుతూ, ప్రజల పట్ల అపారమైన నిబద్ధత, కార్యకర్తలకు అండగా నిలిచే నాయకత్వం, కష్టకాలంలో ధైర్యం నింపే వ్యక్తిత్వం సబితమ్మ గారి ప్రత్యేకత. 'అమ్మా' అంటే నేనున్నా అని భరోసా ఇచ్చే ప్రజా నాయకురాలు వారు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ సీనియర్ నాయకులు డి. రమేష్ ముదిరాజ్, గుమ్మడి కుమార్, నోముల రాము యాదవ్, రాజేష్ యాదవ్, కొంపల్లి జగదీష్, మైసిరెడ్డి, గంజి రాజు, మహేందర్ ముదిరాజ్, మన్నే శివ, రిషి తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## తెలంగాణ హ్యాండ్లూమ్ కార్పొరేషన్‌కు వైస్ చైర్మన్‌గా జక్కని అనిత నియామకం

మైలర్ దేవ్ పల్లి, మే 06 ( వార్త వేదిక సూర్య ) :



తెలంగాణ హ్యాండ్లూమ్ కార్పొరేషన్ లిమిటెడ్ వైస్ చైర్మన్‌గా జక్కని అనిత నియమితు లయ్యారు. పద్మశాలి సమాజానికి చెందిన ఆమె, 2009 సంవత్సరం నుండి కాంగ్రెస్ పార్టీకి నిస్వార్థంగా సేవలు అందిస్తున్నారు. ఈ నియామకానికి సంబంధించి జక్కని అనిత తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ కి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. అలాగే తనపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన మీనాక్షి నటరాజన్ కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, హ్యాండ్లూమ్ రంగ అభివృద్ధికి, ముఖ్యంగా పద్మశాలి హ్యాండ్లూమ్ సంక్షేమానికి కృషి చేస్తానని తెలిపారు. సంప్రదాయ వృత్తిని ఆధునిక మార్కెట్ అవసరాలకు అనుగుణంగా అభివృద్ధి చేయడానికి తన వంతు పాత్ర పోషిస్తానని పేర్కొన్నారు.

# యుద్ధం పేరుతో పేద ప్రజలను దోచుకుంటున్న బీజేపీ ప్రభుత్వం: సిపిఐ నేతలు




### - పెట్రోల్, డీజిల్ కొరత -
### - గ్యాస్ ధరల పెరుగుదలపై బుద్వేల్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం

మైలర్ దేవ్ పల్లి, మే 06 ( వార్త వేదిక సూర్య ) :
పెట్రోల్, డీజిల్ కొరతతో పాటు గ్యాస్ ధరల పెరుగు దలను నిరసిస్తూ రాజేంద్రనగర్ మండల కేంద్రంలోని బుద్వేల్ చౌరస్తాలో సిపిఐ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ తెలంగాణ రాష్ట్ర కంట్రోల్ కమిషనర్ సభ్యులు పుస్తకాలు నర్సింగ్ రావు పాల్గొని కేంద్ర ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పంటల కోత సమయంలో డీజిల్ కొరత కారణంగా రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొం టున్నారని అన్నారు. కొరత లేదని ప్రభుత్వం ప్రకటిస్తున్నప్పటికీ, భూమిపై పరిస్థితులు భిన్నంగా ఉన్నాయని విమర్శించారు. ఐదు రాష్ట్రాల ఎన్నికల అనంతరం కేంద్ర ప్రభుత్వం వాణిజ్య గ్యాస్ సిలిండర్ ధరను భారీగా పెంచి రూ.3100కు చేర్చిందని తెలిపారు.అలాగే పెట్రోల్, డీజిల్ ధరలను లీటరుకు రూ.5 చొప్పున పెంచే యోచనలో ఉన్నారని, గృహ వినియోగ గ్యాస్ సిలిండర్ ధరపై రూ.50 పెంపు ప్రతిపాదనలు ఉన్నాయని పేర్కొన్నారు. ఈ పెరుగుదలలు అమలు అయితే ప్రజలపై మరింత ఆర్థిక భారం పడుతుందని హెచ్చరించారు.

ప్రపంచ మార్కెట్లో ముడి చమురు ధరలు పెరిగినప్పటికీ, దేశంలో చమురు నిల్వలు ఉన్నాయని ప్రభుత్వం చెబుతూనే ధరలను పెంచడం సమంజసం కాదని అన్నారు. పెట్రోల్ బంకుల వద్ద ప్రజలు గంటల తరబడి క్యూల్లో నిలబడటం ప్రభుత్వ వైఫల్యాన్ని సూచిస్తోందన్నారు.గ్యాస్ ధరల పెరుగుదల వల్ల హోటళ్లు, రెస్టారెంట్లు, చిన్న వ్యాపారాలపై తీవ్ర ప్రభావం పడుతోందని, పెట్రోల్, డీజిల్ ధరలు పెరిగితే నిత్యావసర వస్తువుల ధరలు కూడా పెరిగి ద్రవ్యోల్బణం అధికమవుతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ప్రజలు పెద్ద ఎత్తున ఉద్యమించి ధరల పెరుగుదలను తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కన్యగారి నర్సింహ్మారెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం.ఏ. రియాజ్, జిల్లా కౌన్సిల్ సభ్యుడు జే. ఆనంద్ గౌడ్, మండల సహాయ కార్యదర్శి జె. విజయ ఆనంద్ గౌడ్, కార్యాలయ కార్యదర్శి జి. సత్యం, మహిళా సమాఖ్య నాయకురాలు మునేశ్వరి, ఏఐటీయూసీ నాయకుడు సయ్యద్ ఖాజా తదితరులు పాల్గొన్నారు.

## చింతపల్లి మండలంలో రైతు వారోత్సవాలు ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో పాల్గొన్న మాల్ మార్కెట్ చైర్మన్ దొంతం అలివేలు సంజీవరెడ్డి





దేవరకొండ మే 6 (వార్తా వేదిక సూర్య ):-
చింతపల్లి మండలంలో రైతు వారోత్సవాల సందర్భంగా "ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళిక" పై ముఖ్య సమావేశం నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి మాల్ మార్కెట్ కమిటీ చైర్మన్ దొంతం అలివేలు సంజీవ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అలివేలు సంజీవ రెడ్డి మాట్లాడుతూ, ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారి నాయకత్వంలోని ప్రజా పాలన ప్రభుత్వం రైతులకు అందిస్తున్న లాభాలు, సంక్షేమ కార్యక్రమాల గురించి వివరించారు. అలాగే మన ప్రజల నాయకుడు ఎమ్మెల్యే రైతులను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు తీసుకుంటున్న ప్రత్యేక చర్యలను ప్రస్తావించారు. అదనంగా, చింతపల్లిలో సాయిబాబా దేవాలయం సమీపంలో ప్రతిరోజూ రైతులు తమ పంటలను విక్రయించేందుకు కొత్త షాపులను కేవలం రెండు మూడు నెలల్లోనే నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అలాగే మన మండలాన్ని తెలంగాణలో వ్యవసాయ రంగంలో నంబర్ వన్ స్థాయికి తీసుకువెళ్తామని సంకల్పం వ్యక్తం చేశారు.

# నూతన దంపతులను ఆశీర్వదించిన నేరడగుమ్ము కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లోకసాని కృష్ణయ్య



దేవరకొండ మే 6 ( వార్త వేదిక సూర్య ):-
నేరేడుగొమ్ము మండల ఎమ్మార్పీఎస్ మండల ప్రధాన కార్యదర్శి కొత్తపల్లి లింగయ్య పెద్ద కుమారుని వివాహ కార్యక్రమంలో పాల్గొన్న కొత్తపపల్లి మాజీ సర్పంచ్ నేరడగుమ్మ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు లోకసాని కృష్ణయ్య పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించినారు కొత్తపల్లి గ్రామానికి చెందిన లింగయ్య పెద్ద కుమారుని వివాహము బుధవారం రోజున దేవరకొండలోని వైష్ణవి ఫంక్షన్ హాల్‌లో నిర్వహించబడింది. ఈ కార్యక్రమంలో నేరేడుగొమ్ము సర్పంచ్ పులికంటి సుధాకర్ , కొత్తపల్లి సర్పంచ్ , వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఆంధ్రజ్యోతి రిపోర్టర్ నరేందర్ దిశ రిపోర్టర్ చెన్నయ్య , సోషల్ మీడియా రిపోర్టర్ హరీష్ తదితరులు పాల్గొని నవ దంపతులకు ఆశీస్సులు అందజేశారు. వధూవరులకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, వారి దాంపత్య జీవితం సుఖశాంతులతో, ఆనందాలతో నిండాలని ఆకాంక్షిస్తున్నాము.



## శ్రీ సాలాగ్రామ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో 9వ వార్షిక బ్రహ్మోత్సవాలు ప్రారంభం

### - వైభవంగా మొదలైన ఉత్సవాలు -



### - భక్తులకు ప్రత్యేక కార్యక్రమాలు

మైలర్ దేవ్ పల్లి, మే06 ( వార్త వేదిక సూర్య ) :
అత్తాపూర్ సర్కిల్ మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని వెంకన్న గుట్ట వద్ద ఉన్న పద్మావతి గోదా సమేత శ్రీ సాలాగ్రామ వేంకటేశ్వర స్వామి దేవస్థానంలో 9వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. వైశాఖ మాసాన్ని పురస్కరించుకుని నిర్వహిస్తున్న ఈ ఉత్సవాలు భక్తుల ఆధ్యాత్మిక ఉత్సాహాన్ని పెంచుతున్నాయి. బుధవారం ప్రారంభమైన ఈ బ్రహ్మోత్సవాల్లో తొలి రోజు ప్రత్యేక పూజలు, ఆరాధనలు నిర్వహించారు. విష్వక్సేనారాధన, పుణ్యాహవచనం, రక్షాబంధనం, అంకురారోపణ, వాస్తుపూజ, గరుడాధివాసం వంటి పూజా కార్యక్రమాలు వైభవంగా జరిగాయి. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి, భక్తులు స్వామివారిని దర్శించుకుని ఆశీస్సులు పొందారు. ఆలయ నిర్వాహకులు ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ వివిధ ధార్మిక కార్యక్రమాలు, వాహన సేవలు నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేయాలని దేవాలయ ప్రతినిధులు కోరారు.

## దేవరకొండ నియోజకవర్గంనేరడ గొమ్ము మండలంపేర్వాల గ్రామంలో నూతన వధూ వరులను ఆశీర్వదించిన బి ఆర్ యస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్

దేవరకొండ మే 6 ( వార్త వేదిక సూర్య ):-



నేరడ గొమ్మ మండలం పరిధిలోని పేర్వాల గ్రామ పంచాయతీ చెందిన బి ఆర్ యస్ వార్డు సభ్యులు టేకులపల్లి సతీష్ - అఖిల గార్ల వివాహ వేడుకలో పాల్గొనీ నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఆర్ యస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ ఈ కార్యక్రమంలో బి ఆర్ య స్ పార్టీ నాయకులు మండల మాజీ అధ్యక్షుడు లోకసాని తిరుపతయ్య పేర్వాల మాజీ ఎం పి టీ సి పేర్వాల వెంకటయ్య మాజీ సర్పంచ్ కత్తిజ బషీర్ కేతావాత్ చెన్న నాయక్ ఉప సర్పంచ్ రాములమ్మ సత్యనారాయణ చెన్నకేశవులు యువ నాయకులు మణి గౌడ్ ఆంజనేయులు రాఖి వెంకన్న కిట్టయ్య నారయ్య వెంకటయ్య మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## గురువారం రోజు దేవరకొండ నియోజకవర్గంలో ఎమ్మెల్యే నేనావత్ బాలు నాయక్ కార్యక్రమాలు

దేవరకొండ మే 6 (వార్తా వేదిక సూర్య )

ఉదయం 10:00గంటలకు హైదరాబాద్ లో రెవెన్యూ మరియు గృహనిర్మాణ శాఖ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమక్షంలో జరిగే ఉమ్మడి నల్గొండ జిల్లా రివ్యూ మీటింగ్ లో పాల్గొంటారు. మధ్యాహ్నం 1:30 గంటలకు చందంపేట మండలంలోని రేకులగడ్డ గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. అనంతరం సీసీ రోడ్డు ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొంటారు. మధ్యాహ్నం 2:00 గంటలకు చందంపేట మండలం కంబాలపల్లి గ్రామంలో బొడ్రాయి ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొంటరు అని ఎమ్మెల్యే క్యాంపు వర్గలు తెలిపారు

# రైతులే దేశానికి వెన్నుముఖ

## ఎమ్మెల్యే వేముల వీరేశం

## నకిరేకల్ లో రైతు వార్షికోత్సవం

నల్లగొండ బ్యూరో, మే 6 (వార్తా వేదిక సూర్య )






నకిరేకల్ పట్టణంలోని రైతు వేదికలో నిర్వహించిన "రైతు వార్షికోత్సవం" కార్యక్రమంలో ప్రభుత్వ విప్, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ "రైతులు దేశానికి వెన్నుముఖ. రైతు బాగుంటేనే దేశం బాగుంటుంది. రైతుల సంక్షేమం కోసం మన కాంగ్రెస్ ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తోంది. రైతు భరోసా, ఉచిత విద్యుత్, పంట బీమా, కనీస మద్దతు ధరతో కొనుగోళ్లు వంటివి కొనసాగిస్తున్నాం" అని తెలిపారు."రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వాటి పరిష్కారం కోసం తక్షణ చర్యలు తీసుకుంటాం. దళారుల బెడద లేకుండా ప్రభుత్వమే నేరుగా ధాన్యం కొనుగోలు చేస్తోంది" అని హామీ ఇచ్చారు.అనంతరం రైతులతో ముఖాముఖి సమావేశం నిర్వహించి, వారి అభిప్రాయాలు, సూచనలు తెలుసుకున్నారు. సాగునీరు, విత్తనాలు, ఎరువుల సమస్యలపై రైతులు లేవనెత్తిన అంశాలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని చెప్పారు. వ్యవసాయ రంగం అభివృద్ధికి ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్, స్థానిక ప్రజాప్రతినిధులు, వ్యవసాయ శాఖ అధికారులు, రైతులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కొనుగోళ్ల జాప్యంపై రైతుల ఆగ్రహం

హుస్నాబాద్, మే 6: ధాన్యం కొనుగోళ్లలో అధికారులు తీవ్ర జాప్యం చేస్తున్నారని, దీని వల్ల రోజుల తరబడి కొనుగోలు కేంద్రాల వద్దే పడిగాపులు కాయాల్సి వస్తోందని సిద్దిపేట జిల్లా హుస్నాబాద్‌లోని ఆరెపల్లి కొనుగోలు కేంద్రంలోని రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల తీరును నిరసిస్తూ డిపో బైపాస్ రోడ్డుపై రాస్తారోకో చేశారు. రైతులకు బీజేపీ పట్టణ అధ్యక్షుడు బత్తుల శంకర్‌బాబు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో 20 రోజులుగా కొనుగోళ్లు నత్తనడకన నడుస్తున్నాయ ని, దీంతో ఎండ, వానలో ఉండాల్సి వస్తోందన్నారు. క్వింటాల్‌కు 5 నుంచి 6కిలోల తరుగు తీస్తున్నారని ఆరోపించారు. వెంటనే కొనుగోళ్లు వేగవంతం చేసి తరుగుపేరుతో చేస్తున్న దోపిడీని అడ్డుకోవాలని డిమాండ్ చేశారు. ఆందోళన వద్దకు చేరుకున్న ఎస్సై లక్ష్మారెడ్డి రైతులతో మాట్లాడారు. తహసీల్దార్‌తో మాట్లాడానని, రెండు మూడు రోజుల్లో కొనుగోళ్లు పూర్తి చేసేలా ఏర్పాట్లు చేస్తామని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. ఈ కార్యక్రమంలో రైతులు మ్యాకల బాలయ్య, కాశవేని వీరయ్య, మల్లేశం, గొర్ల రాజు, కనుకయ్య, సత్యం, మహేందర్, శ్రీకాంత్, బీజేపీ నాయకులు రాజు, సాంబరాజు, మహేశ్ పాల్గొన్నారు.

# రైల్వే ఉద్యోగాల ఖాళీలను భర్తీ చేయాలి



## ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్ డిమాండ్

దేవరకొండ మే 6 ( వార్తా వేదిక సూర్య ):-

డిండి మండల కేంద్రంలో ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో పోస్ట్ కార్డ్ ఉద్యమాన్నీ విజయవంతం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా అఖిల భారత యువజన సమాఖ్య నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు ఎనమల్ల నవీన్ హాజరై మండల కేంద్రంలోని పోస్ట్ ఆఫీస్ ద్వారా ప్రైమ్ మినిస్టర్ కు లెటర్ల ద్వారా రైల్వే శాఖలోని ఖాళీగా ఉన్నా 2.75 లక్షల ఉద్యోగాలు ఖాళీగా ఉన్నప్పటికీ నియమాకాలు జరగడం లేదు అదే సమయంలో 2 శాతం ఉద్యోగాల కోత నిర్ణయం యువతకు అన్యాయమని,అఖిల భారత యువజన సమాఖ్య పక్షాన తెలియజేస్తున్నాం ఖాళీలు ఎందుకు భర్తీ చేయడం లేదు, ఆర్ ఆర్ బి ఫలితాలు ఎందుకు పెండింగ్లో ఉన్నాయి,ఉద్యోగాల కోత ఎందుకు చేస్తున్నారు, రైల్వేలోని అన్ని ఖాళీలను వెంటనే భర్తీ చేయాలి ఆర్ ఆర్ బి ఫలితాల్లో తక్షణమే విడుదల చేయాలి,ఉద్యోగాల కోత నిర్ణయాన్ని రద్దు చేయాలి,యువతకు మెరుగైన ఉపాధి అవకాశాలు కల్పించాలి ఉద్యోగం మా హక్కు మాపై అన్యాయం ఆపండనీ ప్రైమ్ మినిస్టర్ కు లెటర్ల ద్వారా నిరసన తెలియజేయడం జరిగింది.మా డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని ప్రైమ్ మినిస్టర్ గారిని కోరుతున్నాము.లేదంటే దేశవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని వారన్నారు.ఈ లెటర్లన్నీ ప్రైమ్ మినిస్టర్ గారికి చేరేలా పంపించాలని పోస్ట్ ఆఫీస్ అధికారికి ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏఐవైఎఫ్ మండల కోశాధికారి నాయక్ మధుకర్,ఎండీ ఆదిల్, బుషిపాక గోవర్ధన్,కళ్లెం సిద్దు,శశివరన్,రజినీకాంత్,కొండల్,బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు

# కుకింగ్ గ్యాస్ కార్మికుల సమస్యలు పరిష్కరిస్తాం



## కార్మిక శాఖ కార్యదర్శి దాసరి హరిచందన

నల్లగొండ బ్యూరో, మే 6 (వార్తా వేదిక సూర్య )

కుకింగ్ గ్యాస్ డెలివరీ బాయ్స్ ఎదుర్కొంటున్న సమస్యలను నెల రోజులలోపు పరిష్కరించేందుకు కృషి చేస్తామని కార్మిక శాఖ కార్యదర్శి దాసరి హరి చందన హామీ ఇచ్చారు. బుధవారం తెలంగాణ కుకింగ్ గ్యాస్ డెలివరీ వర్కర్స్ ట్రేడ్ యూనియన్ సలహాదారు కమిటీ చైర్మన్ మాజీ ఐఏఎస్ అధికారి టి చిరంజీవులు,కమిటీ నాయకులు చామకూర రాజు, అధ్యక్షులు నకిరేకంటి శ్రీనివాస్ గౌడ్ కార్యదర్శులు అజయ్ రెడ్డి ,నగేష్ గౌడ్,గ్రేటర్ హైదరాబాద్ నాయకులు యునుస్ తదితరులు కలిసి సెక్రటేరియట్ లో ఎల్.పీ.జీ డెలివరీ బాయ్స్ ఎదుర్కొంటున్న సమస్యలు కార్మిక శాఖ కార్యదర్శి హరిచందన ద్రుష్టి కి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా గౌరవ సలహా దారు కమిటీ చైర్మన్ .టి చిరంజీవులు మాట్లాడుతూ..ఎల్.పీ.జీ డిస్ట్రిబ్యూటర్లు సిలిండర్లు సరఫరా చేసే కార్మికులకు కనీస జీతాలు చెల్లించడం లేదని చెప్పారు. ఈ ఎస్ఐ ,పిఎఫ్ లు ఇవ్వడం లేదంటూ పలు అంశాలు కార్యదర్శి హరిచందన దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా కార్యదర్శి హరిచందన మాట్లాడుతూ.. కార్మికుల సమస్యలపై స్పందించి డిస్ట్రిబ్యూటర్లకు కార్మిక శాఖ తరపున నోటీసులు పంపిస్తామని డిస్ట్రిబ్యూటర్లతో జాయింట్ మీటింగ్ ఏర్పాటు చేస్తామని ఆమె హామీ ఇచ్చారు. రాష్ట్రంలో 806 గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూషనర్లు ఉన్నారని వారు కార్మిక శాఖ ఇతర ప్రభుత్వ శాఖనియమాలను పాటించ కుండా కార్మికుల శ్రమదోపిడికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఐడెంటిటీ కార్డులు అపాయింట్మెంట్ లెటర్ కూడా కనీసం ఇవ్వడం లేదని ఆయన కార్యదర్శి దృష్టికి తీసుకువచ్చా రాష్ట్రంలో 806 గ్యాస్ ఏజెన్సీ డిస్ట్రిబ్యూషనర్లు ఉన్నారని వారు కార్మిక శాఖ ఇతర ప్రభుత్వ శాఖలను నియమాలను పాటించకుండా కార్మికుల శ్రమదోపిడికి పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులకు వివిధమైన ముందస్తు సమాచారం లేకుండా అక్రమంగా తొలగిస్తున్నారని వారాంతపు సెలవులు కూడా ఇవ్వడం లేదని ఈ సందర్భంగా అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ అధికారిని దృష్టికి తీసుకెళ్లారు.



# యథేచ్ఛగా జీరోదందా..!

## హైవేలపై అధికారుల తనిఖీల ఊసేలేదు

## జాడలేని రవాణా శాఖ మొబైల్ స్కాడ్ అధికారులు

## సరిహద్దుల గుండా జోరుగా సరుకు అక్రమ రవాణా

## ప్రభుత్వ ఆదాయానికి గండి

## అంతర్రాష్ట్ర సరిహద్దులో ఇటీవల ఎత్తేసిన రవాణాశాఖ చెక్‌పోస్టులు

జహీరాబాద్, మే 6 : తెలంగాణ-కర్టాటక సరిహద్దులోని అంతర్రాష్ట్ర రవాణా శాఖ చెక్‌పోస్టులను ప్రభుత్వం ఇటీవల ఎత్తివేసింది. దీంతో ప్రభుత్వం కోల్పోతున్న ఆదాయాన్ని ఆన్‌లైన్ విధానంతో భర్తీ చేసేందుకు రవాణా శాఖ సంచార వాహన తనిఖీ(మొబైల్ స్కాడ్)లను ఏర్పాటు చేస్తున్నమని చెప్పినప్పటికీ నేటికి అమలు కావడం లేదు. ఫలితంగా సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలోని ముంబయి-హైదరాబాద్ 65వ జాతీయ రహదారితో పాటు న్యాల్‌కల్ మండలంలోని హుస్సేలి-గణేశ్‌పూర్, మల్గి గ్రామాల శివారులోని తెలంగాణ-కర్ణాటక సరిహద్దుల్లో రవాణా శాఖ అధికారుల తనిఖీలు, నిఘా కరువుడడంతో అక్రమ రవాణా జోరుగా సాగుతున్నది.

పారదర్శకత కోసం ప్రభుత్వం ఆన్‌లైన్ పర్మిట్ల జారీ విధానాన్ని అమలు చేస్తున్నది. దీనికోసం మొగుడంపల్లి మండలంలోని మాడ్గి గ్రామ శివారులోని 65 జాతీయ రహదారి వద్ద అంతర్రాష్ట్ర సరిహద్దులో ఉన్న రవాణా శాఖ చెక్‌పోస్టులను ఇటీవల ఎత్తివేసింది. హైవేలపై నెలకొన్న ట్రాఫిక్ సమస్యతో పాటు రవాణా ఖర్చులు తగ్గించడం, చెక్‌పోస్టుల వద్ద వాహనాలను ఆపాల్సిన అవసరం లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంది. చెక్‌పోస్టులను ఎత్తివేసిన చోట్లలో అత్యాధునిక ఆటోనంబర్ ప్లేట్ రీడర్(ఏఎన్‌పీఆర్) కెమెరాలను బిగిస్తామని ప్రభుత్వం చెప్పింది. కానీ, నేటికీ అక్కడ కార్యరూపం దాల్చలేదు. హైదరాబాద్-ముంబయి 65వ నంబర్ ప్రధాన జాతీయ రహదారి మీదుగా కర్ణాటక, మహారాష్ట్ర, తెలంగాణ తదితర ప్రాం తాల నుంచి నిత్యం వందలాది వాహనాలు రాకపోకలు సాగిస్తున్నాయి.తెలంగాణ వార్తలు

ఆయా ప్రాంతాల నుంచి ఎక్కువగా సరుకు రవాణాతో పాటు ప్రజా రవాణా చేసే ట్రావెల్స్ బస్సులు, మినీ బస్సులు, ట్యాక్సీ వాహనాలు రాకపోకలు సాగిస్తున్నా యి. చెక్‌పోస్టులు ఎత్తివేయక ముందు అక్కడ అధికారులు తాత్కాలిక అనుమతి పత్రాలు జారీచేసేవారు. నిబంధనలకు విరుద్ధంగా సరకును తీసుకెళ్లే వాహనాలపై కేసులు నమోదు చేసేవారు. ప్రస్తుతం అక్కడ చెక్‌పోస్టులను ఎత్తివేయడంతో పెద్ద ఎత్తున్న పప్పు దినుసులు, శనగ, గోధుమ, బియ్యం, మైదా పండి, స్టీల్, గ్రానైట్, సిమెంట్, ఎలక్ట్రానిక్ వస్తువులు, మద్యం, బియ్యం, గంజాయి తదితర సరుకుల అక్రమ రవాణా జోరుగా సాగుతున్నది.

చెక్‌పోస్టులను ఎత్తివేయడంతో అనుమతులు లేకుండా సరుకును తీసుకెళ్లే వాహనాలను గుర్తించేందుకు ఈ-ఎన్‌ఫోర్స్‌మెంట్ విధానాన్ని అమలు చేస్తామని పభుత్వం చెప్పిన్నప్పటికీ, అది అమలు చేయడం లేదు. ఫలితంగా ఆయా ప్రాంతాల నుంచి సరుకు లోడ్‌తో రాకపోకలు సాగించే వాహనదారులు జీఎస్టీ, రవాణా పన్నులు చెల్లించకుండా అక్రమ రవాణా చేస్తున్నారు. ఫలితంగా ప్రభుత్వ ఆదాయానికి గండిపడుతోంది. సంబంధిత అధికారుల పట్టించుకోకపోవడంతో ఆయా ప్రాంతాల నుంచి సరుకు అక్రమ రవాణా భారీగా సాగుతోందనే ఆరోపణలు ఉన్నాయి. ఇప్పటికైనా సంబంధిత శాఖ అధికారులు స్పందించి జీరో దందాకు చెక్ పెట్టాలని పలువురు కోరుతున్నారు.

# ప్రమాదాల నివారణపై ప్రత్యేక అవగాహన






నల్లగొండ బ్యూరో, మే 6 (వార్తా వేదిక సూర్య )

జిల్లాలో బారి వాహనాలు (లారీలు) కారణంగా జరుగుతున్న రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు నల్లగొండ జిల్లా పోలీస్ శాఖ ఆధ్వర్యంలో జిల్లా పోలీస్ కార్యాలయంలో లారీ అసోసియేషన్ ప్రతినిధులు, ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యం మరియు డ్రైవర్లతో ప్రత్యేక అవగాహన సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి జిల్లా ఎస్పీ గారు హాజరై రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమాలు మరియు డ్రైవింగ్‌లో పాటించాల్సిన జాగ్రత్తలపై సూచనలు ఇచ్చారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ.. ఇటీవల జరుగుతున్న రోడ్డు ప్రమాదాల్లో ఎక్కువ శాతం నిర్లక్ష్యపు డ్రైవింగ్, అధిక వేగం, అలసటతో వాహనం నడపడం మరియు మద్యం సేవించి డ్రైవింగ్ చేయడం వంటి కారణాల వల్లనే జరుగుతున్నాయని తెలిపారు. ముఖ్యంగా బారి వాహనాల ప్రమాదాలు తీవ్ర నష్టాన్ని కలిగిస్తాయని, అందువల్ల డ్రైవర్లు మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందని స్పష్టం చేశారు. ప్రతి డ్రైవర్ "డిఫెన్సివ్ డ్రైవింగ్" అలవాటు చేసుకోవాలని ఎస్పీ గారు సూచించారు. అంటే మనం సురక్షితంగా డ్రైవ్ చేయడమే కాకుండా, ఇతర వాహనదారుల పొరపాట్లను ముందుగానే అంచనా వేసి ప్రమాదాలను నివారించే విధంగా అప్రమత్తంగా వాహనం నడపడం. ఇది ముఖ్యంగా లారీలు వంటి బారి వాహనాలు నడిపే డ్రైవర్లకు అత్యంత అవసరమని చెప్పారు. ప్రతి ఒక్కరు వాహనాలు నడిపేటప్పుడు ట్రాఫిక్ నియమాలను కచ్చితంగా అనుసరిస్తూ లైన్ డిసిప్లిన్ పాటిస్తూ,నిర్దేశిత వేగ పరిమితి పాటించాలని అన్నారు. వాహనాలు ఎడమ వైపు నుంచి ఓవర్‌టేక్ చేయకూడదని అన్నారు. అలాగే మెకానికల్ సమస్య, ఏ ఇతర సమస్యలు వచ్చి వాహనం రోడ్డుపై నిలిపివేయాల్సి వచ్చినప్పుడు తప్పనిసరిగా ట్రాఫిక్ కోన్స్, రిఫ్లెక్టర్ స్టిక్కర్లు, ఇండికేటర్లు ఉపయోగించి ఇతర వాహనదారులకు హెచ్చరిక ఇవ్వాలని సూచించారు. అత్యవసర పరిస్థితుల్లో జాతీయ రహదారి టోల్ ఫ్రీ నంబర్ 1033 కు కాల్ చేసి సహాయం పొందవచ్చని తెలిపారు. అలాగే డ్రైవర్లు ప్రతి రెండు గంటలకు ఒకసారి విశ్రాంతి తీసుకోవాలని,ప్రయాణానికి ముందు వాహనాన్ని పూర్తిగా తనిఖీ చేయాలి (బ్రేకులు, టైర్లు, లైట్లు, ఇండికేటర్లు) వాహనాలను ఎక్కడ పడితే అక్కడ నిలపకుండా ట్రాఫిక్‌కు అంతరాయం కలగకుండా చూడాలని అన్నారు.ట్రాఫిక్ నియమాలు ఉల్లంఘించే డ్రైవర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ గారు హెచ్చరించారు. పట్టణంలో ట్రాఫిక్ రద్దీ తగ్గించేందుకు మరియు ప్రమాదాలు నియంత్రణకు బారి వాహనాల రాకపోకలను నియంత్రిస్తూ ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు సాయంత్రం 4 గంటల నుండి 8 గంటల వరకు అనుమతిఉండదని. ఈ సమయాలకు విరుద్ధంగా వాహనాలు నడిపితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ముఖ్యంగా మద్యం సేవించి డ్రైవింగ్ అధిక వేగం అనధికారిక పార్కింగ్ ఇలాంటి కేసుల్లో లైసెన్సుల రద్దు, వాహనాల సీజ్ వంటి చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ సందర్భంగా రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించడం ప్రతి పౌరుడి బాధ్యత అని ఎస్పీ పేర్కొన్నారు. బాధితులను ఆసుపత్రికి తరలించిన వారికి "రహవీర్ పథకం" కింద ప్రోత్సాహక నగదు అందజేయబడుతుందని తెలిపారు.మొదటిసారి -- □25,000,రెండోసారి -- □50,000,మూడోసారి -- □1,00,000 ప్రోత్సాహకం అందుతుందని వెల్లడించారు. "మీ నిర్లక్ష్యపు డ్రైవింగ్ వల్ల ఇతరుల ప్రాణాలు ప్రమాదంలో పడకుండా ప్రతి డ్రైవర్ జాగ్రత్తగా వ్యవహరించాలి. రోడ్డు భద్రత అందరి బాధ్యత" అని జిల్లా ఎస్పీ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్, ఎస్బీ సీఐ ఆదిరెడ్డి, ట్రాఫిక్ సీఐ మహాలక్ష్మయ్య, డిటిఆర్బి రిటైర్డ్ సీఐ అంజయ్య, మిర్యాలగూడ లారీ అసోసియేషన్ ప్రెసిడెంట్ చాంద్ పాషా, సెక్రటరీ రవీందర్ రావు, డ్రైవర్లు, ట్రాన్స్‌పోర్ట్ యాజమాన్యం మరియు ఇతర పోలీస్ అధికారులు పాల్గొన్నారు.



# గాలివాన బీభత్సం

**నేలకొరిగిన వృక్షాలు,విద్యుత్ స్తంభాలు**

**సిద్దిపేట జిల్లాలో వరి పంటకు తీవ్ర నష్టం**

**యుద్ధప్రాతిపదికన సహాయక చర్యలు**

**చేపట్టిన అధికారులు**



**రాయపోల్, మే 6 :** గాలివాన బీభత్సం సృష్టించింది. దీంతో జన జీవనం అతలాకుతలమైంది. సిద్దిపేట జిల్లా రాయపోల్ మండలంలో మంగళవారం రాత్రి గాలివాన వల్ల చేతికి వచ్చిన వరిపంటకు తీవ్ర నష్టం జరిగింది. గాలివానకు 11కేవీ విద్యుత్ స్తంభాలు కొత్తపల్లి రోడ్డు పొడవునా కుప్పకూలడంతో పెను ప్రమాదం తప్పింది. గ్రామానికి విద్యుత్ సరఫరా నిలిపివేశారు. దారిపొడవునా 11కేవీ విద్యుత్ స్తంభాలు, వైర్లు కుప్పకూలగా వాటికి మ-రమ్మతులు చేసేందుకు విద్యుత్ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు.

రాత్రి నుంచి ఉదయం 10 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిచిపోవడంతో ప్రజలు ఇబ్బందులు పడ్డారు. టేంకంపేట, రాంసాగర్, తిమ్మక్కపల్లి గ్రామాలకు వెళ్లే రహదారిపై పెద్దపెద్ద చెట్లు నేలకొరగడంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మండల కేంద్రంలో కూడా రోడ్డు పక్కన ఉన్న రేకుల షెడ్డు ఎగిరిపోయి నడిరోడ్డుపై పడడంతో పెనుప్రమాదం తప్పింది. వేలాది రూపాయల పెట్టుబడులు పెట్టి వరిపంట సాగుచేయగా తీరా కోతకు వచ్చిన క్రమంలో గాలివాన నష్టాలు మిగిల్చింది. దీంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. వ్యవసాయశాఖ అధికారులు కూడా నేలవాలిన వరిపంటను పరిశీలించారు.

**తడిసిన ధాన్యం**

గజ్వేల్, మే 6: గాలిదుమారం, ఈదురుగాలులతో కూడిన గాలివాన మంగళవారం రాత్రి బీభత్సం సృష్టించింది. ఒక్కసారి గాలిదుమారం చెలరేగడంతో రేకులు ఎగిరిపోయాయి. చెట్లు విరిగి రోడ్లపై పడ్డాయి. సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలోని పాతబస్తీలో విద్యుత్ స్తంభం విరిగి ఇంటిపై పడింది. మండల పరిధిలోని అక్కారం వెళ్లే మార్గంలో రోడ్లపై చెట్లు విరిగి పడ్డాయి. దాతర్‌పల్లికి చెందిన జూపల్లి మనెమ్మ ఇంటిపై రేకులు గాలివాన బీభత్సానికి ఎగిరిపడ్డాయి.

రిమ్మనగూడ రాజీవ్ రహదారిపై చెట్లు విరిగి పడటంతో అర్ధరాత్రి సమయంలో చెట్లను తొలిగించారు.స్తంభం విరిగి ట్రాన్స్‌ఫార్మర్‌పై పడడంతో విద్యుత్‌కు తీవ్ర అంతరాయం ఏర్పడింది. జగదేవ్‌పూర్ మండలం తీగుల్‌లో ఇంటిపై చెట్టు విరిగిపడింది. నియోజకవర్గంలోని జగదేవ్‌పూర్, మర్కూక్, ములుగు, వర్గల్ మం డలాల్లో గాలిదుమారం బీభత్సం సృష్టించింది. ఆయా గ్రామా ల్లో కొనుగోలు కేంద్రాలకు తీసుకొచ్చిన ధాన్యం రాశులు తడిసి ముద్దయ్యాయి.

**తూప్రాన్‌లో..**

తూప్రాన్, మే 6 : మెదక్ జిల్లా తూప్రా న్ మండలంలో మంగళవారం రాత్రి అకాల వర్షం కురిసింది. చేతికొచ్చిన వరి పంట నేలకొరిగింది. ఇప్పటికే వరి ధాన్యాన్ని ఆరబెట్టిన కల్లాల్లో వర్షం కల్లోలం సృష్టించింది. పలు ప్రాంతాల్లో ఆరబెట్టిన ధాన్యం వర్షానికి కొట్టుకుపోయింది. తూప్రాన్ తహసీల్దార్ చంద్రశేఖర్‌రెడ్డి మండలంలోని పలు ఐకేపీ కేంద్రాలను సందర్శించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. ఈదురుగాలులకు 14 విద్యుత్ స్తంభాలు, రెండు ట్రాన్స్‌ఫార్మర్లు దెబ్బతిన్నట్లు ట్రాన్స్‌కో సిబ్బంది ప్రాథమికంగా గుర్తించారు. విద్యుత్‌శాఖ సిబ్బంది సహాయక చర్యలు చేపట్టారు. చేతికొచ్చిన పంట దెబ్బతినడంతో చాలామంది రైతులు ఇబ్బందులు పడుతున్నారు.

**కొల్చారంలో..**

కొల్చారం, మే 6: అకాల వర్షం అన్నదాతను ఆగమాగం చేసింది. మెదక్ జిల్లా కొల్చారం మండలం వ్యాప్తంగా బుధవారం సాయం త్రం కురిసిన వర్షం రైతులకు తీరని దుఃఖాన్ని మిగిల్చింది. కొనుగోలు కేంద్రంలో విక్రయించడానికి ఆరబెట్టిన ధాన్యం కుప్ప లు తడిసి నీటి పాలయ్యా యి. టార్పాలిన్లు కప్పే ప్రయత్నం చేసి నా ఫలితం దక్కలేదు. కాంటా నత్తనడకన కొనసాగడంతోనే ధా న్యం తడిసిందని రైతులు ఆరోపిస్తున్నారు. గాలివానకు చిన్నఘనపూర్ శివారులో మెదక్, జోగిపేట రహదారిపై చెట్టు విరిగి రోడ్డు పై పడి రాకపోకలకు అంతరా యం ఏర్పడింది.

# ధాన్యం కొనుగోలు కేంద్రాలు అస్తవ్యస్తం

## తూకాల్లో మోసం రైతుల పై దోపిడీ



**నల్లగొండ బ్యూరో, మే 6 (వార్తా వేదిక సూర్య )**

ధాన్యం కొనుగోలు కేంద్రాలలో నిర్వహణ అస్తవ్యస్తంగా తయారైందని తుకాల లో తేడాలు ఉన్నాయని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి అన్నారు. బుధవారం సిపిఎం రాష్ట్ర కమిటీ మేరకు నల్గొండ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో ఎస్ ఎల్ బి సి బత్తాయి మార్కెట్లోని డీసీఎంఎస్ కొనుగోలు కేంద్రాన్ని పరిశీలించి రైతులను సమస్యలు అడిగి తెలుసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా వీరారెడ్డి మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 45 రోజులు దాటిన నేటికీ 50 శాతం ధాన్యం కూడా సేకరించలేదని నిర్వాహ కేంద్రాలు నత్తనడకన నడుస్తున్నాయని ఆరోపించారు. ఎస్ ఎల్ బి సి కొనుగోలు కేంద్రంలో ఇప్పటికీ 45 రోజులలో 300 మంది రైతులు ధాన్యం తీసుకురాగా 150 మంది రైతుల మాత్రమే కాంటా వేశారని పూర్తి చేయడానికి ఇంకా ఎంత కాలం పడుతుందని ప్రశ్నించారు మరో 15 రోజులలో వర్షాకాలం పంటలకు పనులు ప్రారంభించుకోవాల్సిన రైతులు పంట కావాలి ఉండాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని అన్నారు. అకాల వర్షాలు గాలి దుమారాలతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని సరిపడా లారీలు లేక కాంటావేసిన ధాన్యం బస్తాలు నిలువలు పేరుకుపోయి తరుగుదల వస్తుందని అన్నారు మిల్లర్ల దగ్గర దిగుమతులు ఆలస్యం అవుతున్నాయని 24 గంటలు లోపు మిల్లర్ల దగ్గర దిగుమతి అయ్యే విధంగా అధికారుల పర్యవేక్షణ ఉండాలని డిమాండ్ చేశారు తూకం వేసే మిషన్లు ఎక్కువ తక్కువ ఉన్నాయని సరైన తూకం వేయడం లేదని అన్నారు. 42 కిలోలు తూకం వేస్తున్నప్పటికీ మిల్లర్లు మరికొంత తాలు పేరుతో తగ్గిస్తూ రైతును నిలువు దోపిడీ చేస్తున్నారని ఆరోపించారు. మిల్లుల దగ్గర దిగుమతి అయిన తర్వాత వెంటనే ట్రక్ షీట్ ఇచ్చి రైతులకు జవాబుదారీతనం గా వ్యవహరించాలని అధికారులకు సూచించారు వచ్చిన రైతులు సీరియల్ ప్రకారం కాకుండా రాజకీయ నాయకులు ప్రోత్బలంతో తమ అనునాయుల రాశులను కాంటాలు వేస్తున్నారని ఆరోపించారు. బస్తాలు నింపి కాంటావేసిన తర్వాత లారీలు రాక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని హమాలీలు రోజు వచ్చి పని లేకపోవడంతో నిరాశగా వెనుతిరగ వలసి వస్తుందని అన్నారు. జిల్లా కేంద్రం లోని కూతవేటు దూరంలో ఎస్ ఎల్ బి సి ధాన్యం కొనుగోలు కేంద్రం మర్రిగూడ బైపాస్ దగ్గర గల ధాన్య కొనుగోలు కేంద్రం అధికారుల పర్యవేక్షణ లోపభుఇష్టంగా ఉందని అధికార పార్టీ నాయకుల అరాచకాలు ఆగడాలకు హద్దు అదుపు లేకుండా పోయిందని అన్నారు. లారీలు వెంట వెంటనే పంపించి కాంటాలు తూకాల్లో అక్రమాలు లేకుండా మిషన్లు సక్రమంగా నడిచే విధంగా చూడాలని, రైతులకు ఎలాంటి ఇబ్బంది జరిగిన సహించేది లేదని అన్నారు. రైతుల సమస్యల పరిష్కారం కోసం మే 11 సోమవారం జిల్లా కలెక్టరేట్ ముందు రైతాంగంతో కలిసి ధర్నా నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ పరిశీలన కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు సయ్యద్ హాశం, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, మండల కార్యదర్శి నలపరాజు సైదులు ,పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, దండెంపల్లి సరోజ, రైతులు వెలుగు రాములు దొండ మారయ్య, తోరకప్పుల ఎల్లయ్య,, సుంకిరెడ్డి శేఖర్ రెడ్డి, దైద సులోచన, గనిపల్లి పరమేష్, రుద్రాక్ష శ్రీకాంత్, కొత్త రాజు ,బూర్ర రామచంద్రు, తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం.. అపార నష్టం

**కొనుగోలు కేంద్రాల్లో తడిసిన ధాన్యం**

**పడిపోయిన విద్యుత్ స్తంభాలు**

**గాలివాన బీభత్సంతో పలు చోట్ల కూలిన**

**చెట్లు, దెబ్బతిన్న ఇండ్లు**



**మంచిర్యాలటౌన్, మే 6 :** మంచిర్యాలలో మంగళవారం రాత్రి గాలివాన బీభ త్సం సృష్టించింది. మంచిర్యాలలోని సాయికుంట ఏరియాలోని ప్రభుత్వ బీసీ ఇంటిగ్రేటెడ్ హాస్టల్ గేటు సమీపంలోని చెట్టు కొమ్మలు విరిగిపడ్డాయి. అదే హాస్టల్‌కు మ రోపక్క ప్రహారీపై చెట్టు విరిగిపడింది. 11వ డివిజన్ గోదరివాడ మల్లన్న గుడి సమీపంలో చెట్టుకొమ్మలు విరిగిపడ్డాయి.

దండేపల్లి, మే 6 : మండలంలోని వివి ధ గ్రామాల్లో కొనుగోలు కేంద్రాల్లో తూకానికి సిద్ధంగా ఉన్న ధాన్యం తడిసిపోయా యి. తూకం వేసిన వడ్ల బస్తాల్లోకి నీరు చే రింది. అర్ధరాత్రి ధాన్యంపై కవర్లు కప్పేందుకు రైతాంగం అష్టకష్టాలు పడ్డారు. పలుచోట్ల విద్యాత్ స్తంభాలు నేలకొరిగాయి. దీంతో మంగళవారం రాత్రంతా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. నర్సాపూర్ గ్రామంలో చాతరాజు స్వామి ఇంటిపై కప్పు ఈదురుగాలులకు లేచిపోయింది.

కాసిపేట, మే 6 : మండలంలో గాలివాన బీభత్సంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. రోడ్లపై భారీ వృక్షాలు విరిగి పడ్డాయి. విద్యుత్ స్తంభాలపై చెట్లు విరిగి పడడంతో విద్యుత్ పోల్స్ ఎక్కడికక్కడ విరిగిపోయాయి. తాటిగూడలో ఇండ్లు పాక్షికంగా దెబ్బతిన్నాయి. లంబాడితండా(డీ)లో అజ్మీరా వినోద్‌కు చెందిన ఇల్లు పూర్తిగా ధ్వంసమైంది.

కన్నెపల్లి, మే 6 : మండలంలో గాలి వానతో లింగాల గ్రామంలో పలు ఇండ్ల పై కప్పులు ఎగిరిపోయాయి. విద్యుత్ స్తంభాలు నేలకూలడంతో విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. ప్రజలు భయాందోళనలకు గురయ్యారు. లింగాల గ్రామాన్ని తహసీల్దార్ రాంచందర్ పరిశీలించారు. దెబ్బతిన్న ఇళ్లను పరిశీలించారు.

మందమర్రి, మే 6 : మండల పరిధిలోని బొక్కలగుట్ట, సారంగపల్లి, పొన్నా రం, గుడిపెల్లి, వెంకటాపూర్ గ్రామాల్లోని ధాన్యం కొనుగోళుల కేంద్రాల్లో పోసిన వడ్లు పూర్తిగా తడిపోయాయి. మండలంలోని మామిడితోటలలో మామిడికాయలు నేలరాలాయి.

**అకాల వర్షం రైతన్నలకు కన్నీరే మిగిల్చింది. జిల్లాల్లోని వివిధ మండలాల్లో మంగళవారం రాత్రి గాలివాన బీభత్సం సృష్టించింది. ఆరుగాలం కష్టపడి పండించిన పంట నీటిపాలైంది. ధాన్యం కొనుగోళ్లను ప్రభుత్వం, అధికారులు వేగవంతం చేయకపోవడంతోనే తమకు ఈ దుస్థితి వచ్చిందని రైతులు ఆవేధన వ్యక్తం చేశారు. కొన్నిచోట్ల విద్యుత్ తీగలపై చెట్లకొమ్మలు విరిగి పడడంతో స్తంభాలు నేలకొరిగాయి. పలు ఇండ్ల గోడలు, రేకులు ఎగిరిపోయాయి.**

నెన్నెల, మే 6 : రైతులు వరి పంట సాగుచేసి కోతలకు వచ్చిన పంటను నూర్పిడి చేసి కళ్లాలో ధాన్యం ఆర బోసినప్పటికీ కొనేవారు లేక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. కాని, మండలంలోఎక్కడా ప్రభుత్వ పరంగా కేంద్రాలను ఇప్పటి వరకు ప్రారంభించలేదు. నెన్నెల, మన్నెగూడెం, మైలారం, జోగాపూర్, చితల్తాపూర్, గుండ్ల సోమారం,గంగారం, కొత్తూర్ గ్రామాల పరిధిలో పీఏసీఎస్, ఐకేపీ, డీసీఎంఎస్‌ల ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాల్సి ఉంది కాని, ఒక్కటి కూడా ఏర్పాటు కాలేదు. మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షానికి ధాన్యం కుప్పలు తడిసి దెబ్బతిన్నాయి. గొల్లపల్లి, జోఆపూర్, ఆవుడం, చిత్తాపూర్, నెన్నెల, మన్నెగూడెం గ్రామాల్లో కల్లాలలో ఆర బోసి న ధాన్యం కుప్పలు తడిసి ముద్దయ్యాయి.

**పిడుగుపాటుకు ధాన్యం దగ్ధం**

పెంచికల్ పేట్, మే 6 : మండలంలోని ఎలపల్లి గ్రామానికి చెందిన జరుపుల శ్యామ్ రెండెకరాల వరి ధాన్యం కుప్ప పిడుగుపాటుకు దగ్ధమైంది. బుధవారం ఉద యం ఆర్ఐ రాజేశ్వర్ జీపీవో అనిల్ ఘట నా స్థలాన్ని పరిశీలించి, పంచనామా నిర్వహించారు. అదేవిధంగా ఎల్లూరు ఆశ్రమ ఉన్నత పాఠశాలలో భారీ వృక్షం విద్యార్థులు వ్యాయామం చేసుకునే ఇనుప పరికరాలపై పడడంతో చెట్టుతో పాటు వ్యాయా మ సామగ్రి నేలమట్టమయింది.



హాజీపూర్, మే 6 : మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం, మక్కలు కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయగా, రైతు లు తమ పంటను కొనుగోలు కేంద్రాలకు తరలించారు. అధికారుల నిర్లక్ష్యంతో కొనుగోలు కేంద్రాలలోనే రైతులు పండించిన పంట కుప్పలు తెప్పలుగా నిల్వ ఉన్నాయి. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉన్న పంట ను కాపాడుకునేందుకు రైతులు ఎన్ని కష్టాలుపడ్డప్పటికీ అకాల వర్షంతో ధాన్యం తడి సి ముద్దయిందని రైతులు వాపోతున్నారు. నిర్వాహకులు టార్పాలిన్లు ఇవ్వక పోవడం, రైతులు వారు తీసుక వచ్చి కవర్లు గాలికి లేవడంతో వర్షం పాలయ్యాయన్నారు.

జైపూర్, మే 6: మండలంలోని వివిధ గ్రామాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం తడిసి ముద్దయింది. కొనుగోలు కేంద్రాలకు ధాన్యం వచ్చి 20 రోజులైనా ధాన్యాన్ని మిల్లులకు తరలింపులో అధికారుల జాప్యంతో మంగళవారం రాత్రి అకారణంగా కురిసిన వర్షానికి ధాన్యం తడిసి ముద్దవడంతో పాటు నేల పాలలైంది. దీం తో రైతులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. వివిధ గ్రామాల్లో తడిసిన దాన్యాన్ని జిల్లా అదనపు కలెక్టర్ రాములు స్థానిక తహసీల్దార్ వనజారెడ్డితో కలిసి సందర్శించారు.

కోటపల్లి, మే 3 : కోటపల్లి మండలకేంద్రంలో కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయకపోవడంతో రైతులు చేతికి వచ్చిన ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. కోతకు వచ్చిన వరి పంట నేలకొరగగా, కల్లాలోని ధాన్యం పూర్తిగా తడిసిపోయింది. భీమారం, మే 6 : మండలంలో భీమా రం, కొత్తపల్లి, ఆరెపల్లి, దాంపూర్, ఖాజీపల్లి, బూరుగుపల్లి, గ్రామాల్లోని మామిడి కాయలు నేలరాలాయి. భారీ వర్షం కారణంగా కొనుగోలు కేంద్రాల్లోని ధాన్యం తడిసి ముద్దకాగా, పంటను కాపాడుకునేందుకు రైతులు నానాకష్టాలు పడ్డారు. చెన్నూర్ రూరల్, మే 6: మండలంలోని కిష్టంపేట, ఆస్నాద్, కొమ్మెర, చింతలపల్లి, నాగాపూర్, సోమన్‌పల్లి, బీరెల్లి, పొక్కూర్, నాగాపూర్ గ్రామాల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో ఉ న్న ధాన్యం అంతా తడిసిపోవడంతో రైతులంత తీవ్ర ఆవేధన వ్య క్తం చేశారు. అకాల వర్షాలతో చేతికి వచ్చిన పంట నేల పాల వడంతో తీవ్ర దుఖంలో రైతులు మునిగిపోయారు. అకాల వర్షా లతో నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతులు కోరుతున్నారు. దహెగాం, మే 6 : మండలంలో కరిసిన ఆకాల వర్షానికి కళ్లాల్లో ఆరపెట్టిన వరి ధాన్యం తడిసి ముద్ధయింది. మండలంలోని దహెగాం, లగ్గాం, ఒడ్డుగూడ, ఖర్జీ, గిరివెల్లి, చంద్రపల్లి, కొంచవెల్లి, హత్తిని, పీపీరావు కాలని గ్రామాల్లోని ధా న్యం తడిసింది. దీంతో రైతులు తడిసి ధాన్యంను ఆరపెట్టే పనుల్లో పడడంతో పాటు తీవ్ర నస్టం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు.



# గ్లోకెమ్ పరిశ్రమలో అగ్నిప్రమాదం

బొల్లారం, మే 6: సంగారెడ్డి జిల్లా ఐడీఏ బొల్లారం పారిశ్రామిక వాడలో బుధవారం అగ్ని ప్రమాదం చోటుచేసుకుంది. గ్లోకెమ్ పరిశ్రమలోని ఒక బ్లాక్‌లో ఉదయం హఠాత్తుగా మంటలు చెలరేగడంతో కార్మికులు, స్థానికులు భయాందోళనకు గురయ్యారు. ఒక్కసారిగా మంటలు ఎగిసిపడడంతో దట్టమైన నల్లనిపొగ అలుముకున్నది. అప్రమత్తమైన పరిశ్రమ యాజమాన్యం సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది హుటాహుటిన ఘటనా స్థలానికి చేరుకున్నారు.
సుమారు గంటపాటు శ్రమించి మంటలను పూర్తిగా అదుపులోకి తీసుకువచ్చారు. ఈ ప్రమాదంలో ఒక కార్మికుడికి గాయాలుకాగా యాజమాన్యం గుట్టుచప్పుడు కాకుండా దవాఖానకు తరలించింది. ఘటనపై పోలీసులను వివరణ కోరగా ఎలాంటి ఫిర్యాదు అందలేదని చెప్ప డం గమనార్హం. అగ్నిమాపక సిబ్బంది సకాలంలో స్పందించడంతో పెద్దప్రమాదం తప్పింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడంతో అంతా ఊపిరిపీల్చుకున్నారు. ఆస్తినష్టంపై అంచనా వేసి ప్రమాదానికి గల కారణాలను పోలీసుల విచారణ అనంతరం తెలిసే అవకాశం ఉంది.

# మిల్లర్ల తీరుపై నిరసన వెల్లువ

## సిద్దిపేట జిల్లా తిమ్మాయపల్లిలో రైతుల ధర్నా



నంగునూరు, మే 6 : ప్రభుత్వం వెంటనే ధాన్యం సేకరణ చేపట్టాలని, తాలు పేరుతో రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న మిల్లర్ల పై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ బుధవారం సిద్దిపేట జిల్లా నంగునూరు మం డల పరిధిలోని తిమ్మాయపల్లి రైతులు ఆందోళనకు దిగారు. సిద్దిపేటహనుమకొండ జాతీ య రహదారిపై రైతులు బైఠాయించి నిరసన వ్యక్తం చేశారు. దీంతో ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభించి 15 రోజు లు గడుస్తున్నా నత్తనడకన కొనసాగుతున్నదని రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. వ్యవసాయాధికారులు ధాన్యాన్ని పరిశీలించి బీగ్రేడ్‌గా ధ్రువీకరించినప్పటికీ మిల్లులకు పంపిన ధాన్యంలో తాలుఉందనే సాకుతో మూడు రోజులుగా మిల్లర్లు దిగుమతి చేసుకోవడం లేదని వారు ఆరోపించారు. ఖమంగళవారం రాత్రి కురిసిన వర్షానికి ఆరబోసిన ధాన్యం తడిసి తీవ్రంగా నష్టపోయామని రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న రాజగోపాల్ పేట ఎస్సై వివేక్ తన సిబ్బందితో సంఘటనా స్థలానికి చేరుకున్నారు. ఉన్నతాధికారులతో మాట్లాడి ధాన్యం సేకరణలో జాప్యం లేకుం డా చూస్తామని, మిల్లర్ల సమస్య పరిషరిస్తామని హామీ ఇవ్వడంతో రైతులు నిరసన విరమించారు.

# పారిశుధ్యం.. ప్రక్షాళన

## చెత్త సేకరణలో బల్దియా కొత్త రూల్స్

సిటీబ్యూరో: కేంద్ర ప్రభుత్వం నోటిఫై చేసిన 'ఘన వ్యర్థాల నిర్వహణ నియమావళి-2026'ను క్షేత్రస్థాయిలో కఠినంగా అమలు చేయాలని నిర్ణయించారు. కేసీఆర్ ప్రభుత్వంలో దాదాపు 44 లక్షల డబ్బాలు ఒక్కో డబ్బా 12 లీటర్ల సామర్థ్యంతో రెండు రకాల కలర్స్‌లో ఇంటింటికీ పంపిణీ చేసి స్వచ్ఛ సర్వేక్షణ్‌లో మెరుగైన ర్యాంకులు సాధించారు.
ప్రస్తుతం అదే విధానాలను అమలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. తడిచెత్త , పొడిచెత్త, శానిటరీ వేస్ట్, ప్రత్యేక జాగ్రత్త అవసరమైన వ్యర్థాలు (స్పెషల్ కేర్ వేస్ట్) సేకరించాలంటూ పర్యవేక్షణ బాధ్యతల డిప్యూటీ కమిషనర్లకు అప్పగిస్తూ కీలక ఆదేశాలు జారీ చేశారు. ఇళ్లు, వ్యాపార సంస్థల వద్దే చెత్తను నాలుగు రకాలుగా వేరు చేయడం తప్పనిసరి. వీటితో పాటు తరచూ చెత్త కుప్పలు కనిపించే ప్రాంతాలను పూర్తిగా రూపుమాపేందుకు వార్డు స్థాయి కంటే కింద 'నేబర్ హుడ్ / లోకాలిటీ' స్థాయిలో 'బీట్ సిస్టమ్'ను తీసుకురావాలని నిర్ణయించారు.

# కర్కశ పాలనలో కడతేరిన కర్షకులు

**కొనుగోలు కేంద్రాల్లో మరణమృదంగం**

**పంటలను కాపాడుకోడానికి వెళ్లి నలుగురు అన్నదాతల దుర్మరణం**

**ఈదురుగాలులకు వేర్వేరు చోట్ల గోడ, షెడ్డు కూలి రైతుల మృత్యువాత**

**సర్కార్ నిర్లక్ష్యానికి తండ్రీకొడుకులు బలి**

**ప్రభుత్వం కాంటా వేయని, ధాన్యాన్ని తరలించని కారణంగా ఘోర ఘటనలు**

**మరో ముగ్గురు రైతులకు గాయాలు మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటలో విషాదం**

**అర్ధరాత్రి రైతులు చనిపోతే మధ్యాహ్నం వరకు కన్నెత్తి చూడని ఉన్నతాధికారులు**

**బీఆర్ఎస్ ధర్నాతో ఘటనా స్థలానికి జేసీ**

**బాధిత కుటుంబాలకు రూ.5 లక్షల ఆర్థిక సాయం ప్రకటించిన కేటీఆర్**

**వారంలోనే ఎనిమిదిమంది రైతుల మృతి**



మంచిర్యాల, మే 6 (వార్త వేధిక సూర్య) : పంట ఉత్పత్తుల కొనుగోళ్లలో తీవ్ర జాప్యంచేస్తూ రైతులపాలిట కాంగ్రెస్ సర్కార్ మరణశాసనం రాస్తున్నది. పంటను కొనే దిక్కులేక రోజుల తరబడి కల్లాల్లో కాపలాకాస్తూ, దిగాలుతో అన్నదాతలు పిట్టల్లా రాలిపోతున్నారు. ఇదే దైన్యంతో మంగళవారం అర్ధరాత్రి ఒక్కరోజే నలుగురు అన్నదాతలు మృత్యువాతపడ్డారు. మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండలంలో జరిగిన రెండు వేర్వేరు ఘటనలతో సర్కార్ అలసత్వం కొట్టొచ్చినట్టు బట్టబయలైంది. అకాలవర్షానికి తమ ధాన్యం కాపాడుకొనేందుకు గంపలపల్లిలోని కొనుగోలు కేంద్రం వద్దకు వెళ్లిన తండ్రీకొడుకులు గోడ కూలి మీదపడటంతో మృత్యువాతపడ్డారు. కొత్తూరులోని కొనుగోలు కేంద్రంలో ఉన్న ధాన్యాన్ని రక్షించుకొనేందుకు వెళ్లిన మరో ఇద్దరు రైతులు షెడ్డు కూలి మీదపడటంతో అక్కడికక్కడే ప్రాణాలిడిచారు. తెలంగాణ వార్తలు
ఇదే ఘటనలో మరో ముగ్గురు రైతులు తీవ్రగాయాలపాలయ్యారు. బాధిత కుటుంబాలు, ప్రత్యకసాక్షుల కథనం ప్రకారం.. మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేట మండలం గంపలపల్లి ధాన్యం కొనుగోలు కేంద్రానికి స్థానిక రైతు తనుగుల నాగరాజు (48) ఐదెకరాల్లో పండించిన ధాన్యాన్ని 20 రోజుల క్రితం తీసుకెళ్లాడు. 10 రోజుల క్రితం ధాన్యం తూకం వేసిన అధికారులు తరలించకుండా అక్కడే ఉంచారు. ఈ క్రమంలో మంగళవారం అర్ధరాత్రి ఈదురుగాలులు వస్తుండటంతో నాగరాజు తన పెద్ద కుమారుడు తనుగుల అభిరామ్(24)ను వెంట తీసుకొని కొనుగోలు కేంద్రానికి వెళ్లారు. ధాన్యం బస్తాలపై టార్పాలిన్లు కప్పుతుండగా వర్షం మొదలైంది. హడావుడిగా పరదాలు కప్పిన తండ్రీ కొడుకులిద్దరూ సమీపంలోని ఓ గోడ వద్దకు వెళ్లి తలదాచుకున్నారు. వర్షం ధాటికి ఆ గోడ ఒక్కసారిగా కుప్పకూలడంతో ఊపిరాడక అభిరామ్ అక్కడికక్కడే మృతిచెందారు. తీవ్రంగా గాయపడిన నాగరాజును లక్షెట్టిపేట ప్రభుత్వ దవాఖానకు తీసుకెళ్లి అక్కడి నుంచి కరీంనగర్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలోనే తుదిశ్వాస విడిచాడు.

**షెడ్డు కూలిన ఘటనలో..**

లక్షెట్టిపేట మండలంలోని కొత్తూరు కొనుగోలు కేంద్రానికి రైతు గుండారపు వెంకటేశ్(23) 20 రోజుల క్రితం ధాన్యం తెచ్చాడు. ఇంకా తూకం వేయకపోవడంతో మంగళవారం అర్ధరాత్రి ఈదురుగాలులు, వర్షం నుంచి తన ధాన్యాన్ని కాపాడుకోవడానికి ఆ కేంద్రానికి వెళ్లాడు. ధాన్యపు రాశులపై పరదాలు కప్పి భారీవర్షం వస్తుండటంతో స్థానిక రైతులతో కలిసి సమీపంలోని ఓ షెడ్డులో తలదాచుకున్నాడు. ఈ క్రమంలో ముత్యంపేట గ్రామానికి చెందిన నెల్కె లచ్చన్న(48) తన కొడుకును లక్షెట్టిపేట చౌరస్తా వద్ద హైదరాబాద్ బస్ ఎక్కించి, తిరిగి వెళ్తుండగా వర్షం ఎక్కువ కావడంతో రోడ్డు పక్కన బండి నిలిపి రైతులున్న అదే షెడ్డులోకి వెళ్లాడు. భారీ ఈదురుగాలులకు ఒక్కసారిగా షెడ్డు గోడ కూలి మీద పడటంతో వెంకటేశ్, లచ్చన్న అక్కడికక్కడే మృతి చెందారు. ఇదే ఘటనలో రైతులు ఆకుల మల్లయ్య, ఎంబడి లచ్చన్న, శ్రీదర్ల హరీశ్‌కు తీవ్రగాయాలయ్యాయి. వారిని లక్షెట్టిపేట ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉన్న శ్రీదర్ల హరీశ్‌ను మెరుగైన చికిత్స కోసం మంచిర్యాలకు తరలించారు. +వశీస్త్రతీఖుజూష్త్రఅష =వటవతీవఅఎవ

**'ప్లీజ్ డాడీ.. ఒక్కసారి లేడాడీ'**

లక్షెట్టిపేట మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖాన వద్ద విషాదఛాయలు అలుముకున్నాయి. మృతుల కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల రోదనలు మిన్నంటాయి. ముత్యంపేటకు చెందిన నెల్కె లచ్చన్న మృతదేహాన్ని చూసిన కూతురు, కుమారుడు ఒక్కసారిగా కుప్పకూలిపోయారు. తండ్రిని విగతజీవిగా చూసి గుండెలవిసేలా రోదించారు. 'ప్లీజ్ డాడీ.. లే డాడీ.. ఒక్కసారి చూడు డాడీ!' అంటూ ఆ పిల్లలు తల్లడిల్లిన తీరు చూసి అక్కడున్న వారంతా కంటతడి పెట్టుకున్నారు. తనుగల నాగరాజు, అభిరామ్ మృతితో తమ కుటుంబం రోడ్డుపై పడిందంటూ నాగరాజు భార్య మమత బోరుమన్నారు. 'గవర్నమెంట్ జాబ్‌కు సిద్ధమవుతున్న తన పెద్ద కొడుకు పెళ్లికోసమని ఇంటికొచ్చాడు. ఈలోపు మాయదారి వర్షం వాడిని పొట్టనపెట్టుకున్నది. ఇద్దరూ చనిపోయాక నేనెట్లా బతికేది' అంటూ ఆమె విలపించిన తీరు అందరినీ కదిలించింది.

**బాధిత కుటుంబాలకు బీఆర్ఎస్ పరామర్శ**

లక్షెట్టిపేట ప్రభుత్వ దవాఖానలో మృతుల కుటుంబాలను, బాధిత రైతులను బుధవారం మాజీ మంత్రి జీవన్‌రెడ్డి, మంచిర్యాల మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు విజిత్‌రావు పరామర్శించారు. మృతుల కుటుంబాలను అన్నివిధాలుగా అండగా ఉంటామని వారికి హామీ ఇచ్చారు. తూకం వేసి 10 రోజులవుతున్నా ధాన్యం తరలించకుడా నిర్లక్ష్యంగా వ్యవహరించిన డీఆర్‌డీవో పీడీపై, జాయింట్ కలెక్టర్‌పై, జిల్లా కలెక్టర్‌పై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని మాజీ మంత్రి జీవన్‌రెడ్డి డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలను పరామర్శించిన అనంతరం లక్షెట్టిపేట తహసీల్దార్ దిలీప్‌కుమార్‌పై జీవన్‌రెడ్డి ఆగ్రహం వ్యక్తంచేశారు. నిబంధనల ప్రకారం కొనుగోలు కేంద్రాల్లో తూకం వేసిన 24 గంటల్లో ధాన్యాన్ని తరలించాలి? లేదా? మీ కలెక్టర్‌ను అడగండి.. అని అధికారులను నిలదీశారు. ధాన్యం సకాలంలో కొనుగోలు చేయకపోవడానికి, తమ పంటను కాపాడుకోడానికి వెళ్లిన రైతుల మృతికి కారణం మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్‌సాగర్‌రావు అనిమాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు ఆరోపించారు.

**రైతుల ఉసురుపోసుకుంటున్న కాంగ్రెస్ : నిరంజన్‌రెడ్డి**

హైదరాబాద్, మే 6 రాష్ట్రంలో నెలల తరబడి కాంగ్రెస్ ప్రభుత్వం పంట కొనుగోళ్లు చేపట్టకుండా రైతుల ఉసురు పోసుకుంటున్నదని వ్యవసాయశాఖ మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి విమర్శించారు. మంచిర్యాల జిల్లాలో వేర్వేరు సంఘటనల్లో కొనుగోలు కేంద్రాల వద్ద నలుగురు రైతులు మరణించడం, పలువురు రైతులు గాయాల పాలవడానికి కారణం కాంగ్రెస్ ప్రభుత్వ బాధ్యతారాహిత్యమేనని మండిపడ్డారు. అవి ప్రమాదవశాత్తూ జరిగిన మరణాలు కావని, నిర్లక్ష్యపూరిత జాప్యంతో ప్రభుత్వం చేసిన హత్యలుగా అభివర్ణించారు. మూడురోజుల్లో కొనుగోలు కేంద్రాల వద్ద ఏడుగురు రైతులు చనిపోవడం అత్యంత బాధాకరమని బుధవారం ఒక ప్రకటనలో ఆవేదన వ్యక్తంచేశారు. పంటలను యుద్ధప్రాతిపదికన కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.

**రైతుల మరణాలు సర్కార్ హత్యలే!**

**వారాల తరబడి పంట కొనకుండా అలసత్వం ప్రదర్శిస్తున్న ప్రభుత్వం**

**మృతుల కుటుంబాలకు 25 లక్షల ఎక్స్ గ్రేషియా వెంటనే ప్రకటించాలి**

**బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్**

హైదరాబాద్, మే 6 : కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు ఉండి ప్రాణాలిడుస్తున్న రైతులవి.. రాష్ట్ర ప్రభుత్వం చేసిన హత్యలేనని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ధ్వజమెత్తారు. మంచిర్యాల జిల్లాలో ఇటీవల రెండు వేర్వేరు ఘటనల్లో కొనుగోలు కేంద్రాల వద్ద వర్షం, ఈదురుగాలుల ధాటికి గోడ, షెడ్డు కూలి నలుగురు రైతులు దుర్మరణం చెందడం, పలువురు రైతులు గాయాల పాలవడం బాధాకరమని పేర్కొన్నారు. బుధవారం ఎక్స్ వేదికగా మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపం ప్రకటించారు. మరణించిన రైతుల కుటుంబాలకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే రూ.25 లక్షల చొప్పున ఎక్స్‌గ్రేషియా ప్రకటించి, గాయపడిన రైతులకు మెరుగైన వైద్యసాయం అందించాలని డిమాండ్ చేశారు. రైతులు పండించిన పంటను వారాల తరబడి కొనకుండా కాంగ్రెస్ ప్రభుత్వం ఆలసత్వం ప్రదర్శిస్తున్నదని విమర్శించారు. వివిధ కొనుగోలు కేంద్రాల వద్ద పడిగాపులు పడుతూ మూడు రోజుల్లోనే ఏడుగురు రైతులు మ-రణించారని, ఇవన్నీ రాష్ట్ర సరార్ చేసిన హత్యలేనని ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా కల్లాలు, కొనుగోలు కేంద్రాల్లో ఉన్న అన్ని పంటలను వెంటనే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ వార్తలు

**50 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలి**

**బీఆర్ఎస్ నేతలు జీవన్‌రెడ్డి, దివాకర్‌రావు**

'ప్రభుత్వ నిర్లక్ష్యంతో లక్షెట్టిపేట మండలంలో బలైన నలుగురు రైతుల కుటుంబాలకు రూ.50 లక్షల చొప్పున పరిహారం చెల్లించాలి. ఈ ఘటనకు బాధ్యత వహిస్తూ సీఎం రేవంత్‌రెడ్డి తన పదవికి రాజీనామా చేయాలి' అని బీఆర్ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జీవన్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే దివాకర్‌రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలను ఆదుకోవాలని డిమాండ్ చేస్తూ బీఆర్ఎస్ ఆధ్వర్యంలో బాధిత కుటుంబాలు, రైతులతో కలిసి ఉత్కూర్ చౌరస్తాలో జాతీయ రహదారిపై బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సకాలంలో పంటలు కొనుగోలు చేయకపోవడం, కొన్న ధాన్యాన్ని తరలించకపోవడంతోనే రైతులు అర్ధరాత్రి కొనుగోలు కేంద్రాలకు వెళ్లాల్సి వచ్చిందని తెలిపారు. నలుగురు రైతులదీ ప్రభుత్వ హత్యలేనని ధ్వజమెత్తారు. మృతుల కుటుంబాలకు బీఆర్ఎస్ తరఫున ఒక్కొక్కరికి రూ.5 లక్షల సాయం అందిస్తామని పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హామీ ఇచ్చారని వెల్లడించారు. మృతుల కుటుంబాలకు రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని కలెక్టర్, సీఎస్‌కు ప్రతిపాదనలు పంపుతామని, దానికి సంబంధించిన కాపీని అందజేసి, ధర్నాను విరమించాలని జాయింట్ కలెక్టర్ (రెవెన్యూ) చంద్రయ్య కోరారు. దీంతో సాయంత్రం ధర్నా విరమించారు. ఈ సందర్భంగా తమను ఆదుకోవాలని కోరుతూ నాగరాజు భార్య మమత డీసీపీ, జేసీ కాళ్లు పట్టుకొని వేడుకోవడం అందరినీ కంటతడి పెట్టించింది.

# నకిరేకల్ అభివృద్ధికి బీఆర్ఎస్ కృషి

**పట్టణాభివృద్ధి మున్సిపల్ చైర్మన్, కౌన్సిలర్ల కృషి ఎనలేనిది**

**100 పడకల దవాఖాన ఏర్పాటుతో నెరవేరిన చిరకాల వాంఛ**

**నకిరేకల్ మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య**

నకిరేకల్, మే 6: వార్త వేధిక సూర్య

బీఆర్ఎస్ హయాంలో రూ.67.60 కోట్లతో నకిరేకల్ మున్సిపాలిటీని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దామని, పట్టణ ప్రజల చిరకాల వాంఛ అయిన 100 పడకల దవాఖాన నిర్మించామని, పట్టణాభివృద్ధికి మున్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్, కౌన్సిలర్ల కృషి ఎనలేనిదని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య కొనియాడారు. నకిరేకల్ మున్సిపాలిటీ పాలకవర్గం పదవీకాలం ముగియడంతో మంగళవారం నకిరేకల్‌లోని సువర్ణగార్డెన్ ఫంక్షన్ హాల్‌లో మున్సిపల్ చైర్మన్, రాచకొండ శ్రీనివాస్, కౌన్సిలర్లు పల్లె విజయ్, చింతా స్వాతీ త్రిమూర్తులను ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా లింగయ్య మాట్లాడుతూ.. తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు సహకారంతో నకిరేకల్‌లో రూ.32 కోట్లతో 100 పడకల దవాఖాన నిర్మించామన్నారు. అలాగే రూ.26 కోట్లతో పద్మానగర్ బైపాస్ నుంచి ఇనుపాముల బైపాస్ వరకూ 4 కిలోమీటర్ల మేర సెంట్రల్ లైటింగ్, డివైడర్ల నిర్మాణం చేపట్టామని, రూ.20 కోట్ల తో పట్టణంలోని 20 వార్డుల్లో అంతర్గత సీసీ రోడ్లు,



మురుగు కాల్వల నిర్మాణాలు చేపట్టామని, రూ.2 కోట్లతో నకిరేకల్ మెయిన్ సెం టర్ నుంచి చీమలగడ్డ ఫ్లైఓవర్ వరకూ సీసీ రోడ్డు నిర్మాణాలు చేపట్టామన్నారు.
పట్టణాన్ని ఆదర్శ మున్సిపాలిటీగా తీర్చిదిద్దడంలో చైర్మన్ శ్రీనివాస్, కౌన్సిలర్ల కృషి ఎనలేనిదని కొనియాడారు. ప్రజలకు చేసిన సేవ ఎప్పటికీ నిలిచిపోతుందని, మంచి పనులు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. ప్రజల ఆశీర్వాదం తో భవిష్యత్‌లో ప్రజలకు మరింత సేవ చేయాలని ఆయన ఆకాంక్షించారు. పదవీకాలం ముగిసినా, ప్రజా సమస్యలపై నిరంతరం పనిచేయాలన్నారు. తెలంగాణ వార్తలు
కార్యక్రమంలో మన్సిపల్ చైర్మన్ రాచకొండ శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్లు పల్లె విజయ్, చింతా స్వాతీత్రిమూర్తులు, నకిరేకల్, కట్టంగూర్ మాజీ జడ్పీటీసీలు మాద ధనలక్ష్మినగేశ్,
తరాల బలరాం, తాటికల్ సర్పంచి బంటు రవి, నకిరేకల్, కేతేపల్లి బీఆర్ఎస్ మం డల అధ్యక్షులు ప్రగడపు నవీన్‌రావు, మారం వెంకట్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నోముల కేశవరాజు, ఉపాధ్యక్షుడు గుండగోని జంగయ్య, బీఆర్ఎస్ యూత్ అధ్యక్షుడు పేర్ల కృష్ణ కాంత్, సీనియర్ నాయకులు సోమ యాదగిరి, పెం డెం సదానందం, సామ శ్రీనివాస్‌రెడ్డి, యానా ల లింగారెడ్డి, గుర్రం గణేశ్, కొండ వినయ్, ఎండీ అఖిల్, బీమనబోయిన ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# దళిత బంధు నిధులను ఎమ్మెల్యే సామేల్ అడ్డుకోవడం తగదు



**మోత్కూరు, మే 06 (వార్త వేదిక సూర్య):** గత బారాస ప్రభుత్వ హాయంలో దళితుల సంక్షేమం కోసం దళిత బంధు పథకం అప్పటి ప్రభుత్వం ప్రవేశపెట్టి ఒక్కో కుటుంబానికి 10 లక్షల రూపాయలను భరోసా ఇచ్చిందని బారాస విద్యార్థి విభాగం ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు డాక్టర్ బుషిపాక గణేష్. అన్నారు. బుధవారం ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ ఈ డబ్బులను 2023 ఎన్నికల ముందు మోత్కూరు,అడ్డగూడూరు మండలాలకు చెందిన దళితులకు మొదటి విడత 3 లక్షలను అప్పటి ప్రభుత్వం విడుదల చేసి, కలెక్టర్ ఫ్రీజింగ్ అకౌంట్ లో పెట్టారని, ఈ డబ్బులను విడుదల చేయాలని స్థానిక ఎమ్మెల్యే మందుల సామేల్ ఎంత మొరపెట్టుకున్న కనికరించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈమొదటి యూనిట్లు మంజూరైన లబ్ధిదారులకు గ్రౌండింగ్ పూర్తిచేయాలని 2025లో రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ ఎండి కలెక్టర్లకు ఆదేశాలు జారీ చేశారని, యాదాద్రి జిల్లాలో మాత్రం నిదులను విడుదల చేయకుండా ఎమ్మెల్యే సామేల్ అడ్డుపడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఎమ్మెల్యే వెంటనే చర్యలు తీసుకొని గ్రౌండింగ్ పూర్తి చేసి నిధులు విడుదల చొరవ చూపాలని లేనియెడల దళిత బంధు నిధులు విడుదలైన లబ్ధిదారులు 254 కుటుంబాల పిల్లలతో రాష్ట్ర సచివాలయాన్ని ముట్టడిస్తామని గణేష్ హెచ్చరించారు. ఈ సమావేశంలో దళిత బంధు లబ్ధిదారులు కూరెళ్ళ రమేష్, బండి వెంకటేష్, దాసరి నరేష్,బుశిపాకశ్రీకాంత్, ఆనంద్ నాగరాజు ఆనందం తదితరులు పాల్గొన్నారు.

# పిఏసిఎస్ చైర్మన్‌గా ఇమ్మడి రాంరెడ్డి



**యాదగిరిగుట్ట మే 6 (వార్త వేదిక సూర్య) :** పిఏసిఎస్ చైర్మన్ గా ఉమ్మడి రాంరెడ్డి బుధవారం కార్యాలయంలో పదవి బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతుల సంక్షేమానికి వారి అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు. ప్రభుత్వం పిఏసిఎస్ పాలకవర్గానికి నామినేటెడ్ పద్ధతిలో భర్తీ చేసేందుకు ప్రయత్నించగా తామంతా కోర్టుకు వెళ్లామని గౌరవ హైకోర్టు తమకు అనుకూలంగా తీర్పునిచ్చారని అన్నారు. తిరిగి తమనే ఎన్నికలు జరిగే వరకు బాధ్యతలు చేపట్టాల్సిందిగా హైకోర్టు ఆదేశాలు ఇచ్చిందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికైనా పిఏసిఎస్ లకు ఎన్నికలు జరపాలని అన్నారు. నామినేటెడ్ పద్ధతిలో కాకుండా ఎన్నికలు జరిపితేనే రైతులకు న్యాయం జరుగుతుందని అన్నారు. రైతులకు సకాలంలో యూరియ, విత్తనాలు అందించేందుకు తగిన పంట పెట్టుబడి రుణాలు అందించేందుకు కృషి చేస్తున్నామని అన్నారు. రైతులకు ఎక్కడ ఏ ఇబ్బంది వచ్చినా వారిని ఆదుకునేందుకు సిద్ధంగా ఉన్నామని అన్నారు. ఈ సందర్భంగా తిరిగి పిఏసిఎస్ చైర్మన్ గా ఎన్నికైన ఇమ్మడి రామ్ రెడ్డికి పలువురు గ్రామాల సర్పంచులు, రైతులు, నాయకులు పెద్ద ఎత్తున పూలమాలలు, శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు నాయకులు రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# చేనేత కార్మికులకు ఉచిత హెల్త్ క్యాంపును ప్రారంభించిన సర్పంచ్



**రామన్నపేట,మే 6 (వార్త వేదిక సూర్య):** బుధవారం నాడు సిరిపురం గ్రామం చేనేత సహకార సంఘం భవనము నందు (వీవర్స్) చేనేత కార్మికుల కొరకు హెల్త్ క్యాంప్ ను గ్రామ సర్పంచ్ అంబటి ఉపేంద్ర రవీందర్ రెడ్డి ,మరియు వెల్లంకి సర్పంచ్ ఈడెన్ రాధా శ్రీనివాస్ ప్రారంభించడం జరిగింది. ఈ క్యాంపులో మొత్తం111 మందికి పరీక్షలు నిర్వహించటం జరిగింది మరియు ఉచితంగా మందులు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమం లో 63 మంది పురుషులు 48 మంది మహిళలు పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మూడు దొడ్ల అనుషా రమేష్, సొసైటీ డైరెక్టర్ గుండు రాజు, సంగిశెట్టి వెంకటమ్మ, కార్యవర్గ సభ్యుడు రాపోలు రమేష్, వార్డు మెంబర్ కృష్ణమాచారి, పున్న వెంకటేశం, గ్రామ పెద్దలు పున్న వెంకటేశం, మిర్యాల భాస్కర్,డాక్టర్లు, జనరల్ ఫిజీషియన్ డాక్టర్ విజయ్, ఎముకల వైద్యులు డాక్టర్ రవి కంటి వైద్యులు డాక్టర్ సోనాలి భరద్వాజ్, చౌటుప్పల్ డిప్యూటీ డి యమ్ అండ్ హచ్ ఓ డాక్టర్ యశోద, మండల వైద్యాధికారి డాక్టర్ అశ్విని కుమార్, అప్తాలామి క్ ఆఫీసర్స్ ఐ పద్మ, గాయత్రి, మునిపంపుల,గ్రాంజ సిబ్బంది, ఆశావర్కర్స్ పాల్గొన్నారు

# వచ్చే ఏడాది నుంచి విద్యార్థులకు అల్పాహారం

- **2026-27 నుంచి అమలుకు రూ.400కోట్లు ఖర్చు**
- **ప్రీప్రైమరీ నుంచి ఇంటర్ వరకు అమలు కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి**
- **విద్యార్థులకు ఉదయం టిఫిన్, మధ్యాహ్న భోజనం**



**మహేశ్వరం మే 06 వార్త వేదిక సూర్య:** వచ్చే విద్యాసంవత్సరం (2026- 27) ప్రీమైమరీ నుంచి ఇంటర్మీయట్ విద్యార్థుల వరకు ఉదయం అల్పాహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందని మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, చెప్పారు. దీనివల్ల మహేశ్వరం నియోజకవర్గంలోని వేలాది మంది పేద, మధ్య తరగతి విద్యార్థులకు కడుపునిండా ఉదయం అల్పాహారం, మధ్యాహ్న భోజనం అందుతుందని కేఎల్ఆర్ , తెలిపారు. మహేశ్వరం మండలం 54, కందుకూర్ మండలం 54, బాలాపూర్ మండలంలో 38 పాఠశాలతోపాటు 3 ఇంటర్మీడియట్ కాలేజీలు ఉన్నాయి. ఆర్కేపురం, సరూర్ నగర్ డివిజన్లల్లో ఉన్న బడుల్లో చదివే పేద విద్యార్థులకు మంచి పౌష్టికాహారం అందనుందని మాజీ లెక్చరర్ కేఎల్ఆర్, హర్షం వ్యక్తం చేశారు.పాలు, రాగి జావా, ఉప్మా , వెజ్ బిర్యానీ, కిచ్చిడీ, పులిహోరా, పూరీలు రోజూ ఒక ఐటెంను వడ్డించాలని ప్రభుత్వం నిర్ణయించిందని లక్ష్మారెడ్డి, తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా 25వేల పాఠశాలల్లో దాదాపు 18 లక్షల మంది విద్యార్థుల కోసం రూ.400 కోట్లు తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం, సీఎం రేవంత్ రెడ్డి, నాయకత్వంలో ఖర్చు చేయనున్నట్లు కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి, తెలిపారు . ఇప్పటికే మధ్యాహ్న భోజన పథకానికి రూ.360 ఖర్చు చేస్తుందని గుర్తు చేశారు. కేఎల్ఆర్ ,ట్రస్ట్ ద్వారా బడుగు, బలహీన వర్గాలకు లీడ్ ఇండియా ప్రోగ్రాం ద్వారా ఇప్పటికే లక్షలాది మంది పేద విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందిస్తుంది. ప్రభుత్వానికి సైతం విద్యార్థుల ఇబ్బందులను నివేదిక రూపంలో లీడ్ ఇండియా టీం అందజేస్తుంది

# ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

**- తెలంగాణ రైతు సంఘం డిమాండ్**

**వలిగొండ , మే 6 (వార్తావేదిక సూర్య) :** ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని రైతు సంఘం జిల్లా నాయకులు శీర్క శ్రీశైలం రెడ్డి , మండల కార్యదర్శి కందాడి సత్తిరెడ్డిలు డిమాండ్ చేశారు. బుధవారం వలిగొండ మండల పరిధిలోని పహిల్మాన్ పురం, టేకుల సోమవారం ధాన్యం కొనుగోలు కేంద్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండాదాన్యం కొనుగోలు చేస్తున్నాం అని చెప్తున్నప్పటికీ అనేక గ్రామాల్లో ధాన్యం కొనుగోలు నత్త నడక నడుస్తా ఉన్నాయి అన్నారు. మిల్లుల దగ్గర ధాన్యం దిగుమతి సరిగా జరుగుతలేదని అన్నారు. దీని కారణంగా లారీలు సరిగా రావడం లేదని అన్నారు. ప్రభుత్వం వెంటనే మిల్లుల దగ్గర లారీలను దిగుమతి చేయించి లారీల కొరతను నివారించి ధాన్యం కొనుగోలు వేగవంతం చేసి రైతులను ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల రైతులు బంధారపు ధనుంజయ్, చేకూరి నగేష్, రేపాక ముత్యాలు, ఎలిమినేటి ,జక్కా నర్సిరెడ్డి, బండారి స్వామి, ఉంగురాల కిష్టయ్య , వీరస్వామి రెడ్డి, పల్లె లింగస్వామి, గజ్జి పాండు, పాటి వెంకటరెడ్డి, జక్కా రాంచంద్రారెడ్డి, పైళ్ల కొండల్ రెడ్డి ,బొడ్డు నర్సమ్మ, బండి ఐలమ్మ ,పల్లె పారిజాత,గజ్జి బాలమణి, ఆర్ వేంకటేశ్వరరెడ్డి, దండెబోయిన శ్రీను ,గూడూరు సంజీవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తా

**- రాష్ట్ర సమాచార హక్కు కమీషనర్ అయోధ్య రెడ్డి**

**మోత్కూరు, మే 06 (వార్త వేదిక సూర్య ):** జర్నలిస్టులకు ఏలాంటి సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకవస్తే వారి సమస్యల కోసం రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లి నిరంతరం కృషి చేస్తానని రాష్ట్ర సమాచార హక్కు కమీషనర్ బోరెడ్డి అయోధ్యరెడ్డి అన్నారు. బుధవారం మోత్కూరు కు ఓ ప్రైవేట్ కార్యక్రమానికి హాజరైన వచ్చిన అయోధ్య రెడ్డికి స్థానిక విశ్రాంతి భవనం లో టి.యు.డబ్ల్యూ.జే (ఐజేయు) మండల శాఖ ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికారు. అనంతరం శాలువాలతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జర్నలిస్టులు ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ రెండు కళ్ళుగా పనిచేస్తూ ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకు వస్తున్నారని తెలిపారు. సమాచార హక్కు చట్టంపై ప్రజలలో అవగాహన పెంపొందించడంలో మీడియా పాత్ర ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టి.యు డబ్ల్యూ జే (ఐజేయు) రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు వెలిమినేటి జాహంగీర్, సీనియర్ జర్నలిస్టులు ఎస్. ఎన్ .చారి , కాగితాల నర్సిరెడ్డి, టి యు డబ్ల్యూ జే (ఐజేయు) జిల్లా ఉపాధ్యక్షులు దబ్బేటి సోంబాబు, మండల అధ్యక్ష ,కార్యదర్శులు ఆకవరం శ్రీనివాసులు,మాశెట్టివెంకన్న, స్థానిక జర్నలిస్టులు చేపూరి అనిల్, గుండు ప్రసాద్, ఎం.డి.షాకీర్, బుర్ర శ్రీనివాస్ గౌడ్,కూరెళ్ళ విష్ణు,వారాల నరేష్ ,దాసగాని చంద్రయ్య, చింతల నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వం చాటుకున్న కొప్పుల హరిదీప్ రెడ్డి పేదింటి పెళ్లికి ఆర్థిక సహాయం

- **ఆపదలో ఉన్న వారికి అండగా 'కెహెచ్ఆర్ ఫౌండేషన్' ఇరవై వేల ఆర్థిక భరోసా**
- **పెద్దన్నలా వచ్చి ఆదుకున్నారు: మారబోయిన హరీష్ సోదరి పెళ్లికి కెహెచ్ఆర్ ఫౌండేషన్ సాయం**

**ఆత్మకూరు (ఎం), మే 06 , (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా

ఆత్మకూరు (ఎం) మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ యువ నాయకులు మారబోయిన హరీష్ కుటుంబం గత కొన్నేళ్లుగా తండ్రి కుమార్ మరణంతో ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. తాజాగా వారి ఇంట్లో చిన్న కూతురు పెళ్లి నిశ్చయం కావడంతో ఆర్థిక భారం పెరిగిన తరుణంలో కెహెచ్ఆర్ ఫౌండేషన్ అండగా నిలిచింది.కెహెచ్ఆర్ ఫౌండేషన్ ఛైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి ఆ కుటుంబానికి రూ. 20,000/- నగదును అందజేశారు."కుటుంబంలో పెద్ద దిక్కు లేరనే లోటు రానివ్వకుండా, ఒక అన్నలా నేనున్నాను" అంటూ హరిదీప్ రెడ్డి ఆ కుటుంబానికి ధైర్యాన్ని ఇచ్చారు.

ఈ సేవా కార్యక్రమంలో యాట ప్రవీణ్, రాజు, మల్లేష్, రమేష్, వినోద్, దిలీప్, శశి కుమార్ తదితరులు పాల్గొన్నారు.



# నూతన దంపతులను ఆశీర్వదించిన ఎంపీ , ఎమ్మెల్యేలు మాజీ ఎమ్మెల్యేలు సమాచార కమీషనర్

**మోత్కూరు మే 06 (వార్తా వేదిక సూర్య )** ఢిల్లీ ఆంధ్రప్రభ చీఫ్ బ్యూరో గా పనిచేస్తున్న మల్లెబోయిన సత్య,పూజ ల వివాహ వేడుకలు బుధవారం మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని మధుర మీనాక్షి ఫంక్షన్ హాల్ లో జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి. పాల్గొని నూతన దంపతులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమాచార కమీషనర్ బోరెడ్డి అయోధ్య రెడ్డి, ఆలేరు ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, తుంగతుర్తి,ఆలేరు మాజీ ఎమ్మెల్యే లు డా గాధరి కిశోర్ కుమార్, బూడిద బిక్షమయ్య గౌడ్,గ్రేటర్ హైదరాబాద్ మాజీ మేయర్ బొంతు రామ్మోహన్, బి సి సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షుడు జాజుల శ్రీనివాస్ గౌడ్, జిల్లా కాంగ్రెస్ మాజీ ఉపాధ్యక్షుడు పైళ్ల సోమి రెడ్డి,బి ఆర్ ఎస్ రాష్ట్ర యూ త్ నాయకులు నేవురి ధర్మేంధర్ రెడ్డి,మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వంగాల సత్యనారాయణ, సి ఐ వెంకటేశ్వర్లు, కౌన్సిలర్లు,సర్పంచ్ లు,ప్రజా ప్రతినిధులు,జర్నలిస్టులు తదితరులు పాల్గొన్నారు.





యాదాద్రి భువనగిరి సంపుటి : 1 సంచిక : 340
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి గురువారం, మే 7, 2026

# సమస్యల పరిష్కారం కోసం ప్రజలు పోరాటాలను సన్నద్ధం కావాలి

- సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు



**మోత్కూరు, మే 06 (వార్త వేదిక సూర్య) :** ప్రజా సమస్యల పరిష్కారం కోసం, ఎన్నికల ముందు ఇచ్చిన హామీల అమలుకై ప్రజలు పోరాటాలకు సన్నద్ధం కావాలని సిపిఎం మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు ప్రజలకు పిలుపు నిచ్చారు. బుధవారం మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామంలో మేడే వారోత్సవాలలో భాగంగా సిపిఎం జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలో ఏ రాజకీయ పార్టీ అధికారంలోకి వచ్చిన కార్పొరేట్లకు ఆస్తులు సమకూర్చేందుకే పనిచేస్తున్నాయన్నారు. ఈ క్రమంలోనే విద్యా,వైద్యం,ఉద్యోగం వ్యాపారం అయ్యాయని సంపన్నులకే తప్ప, సామాన్య ప్రజలకు దక్కలేని పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోజురోజుకు పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలను నియంత్రించడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విఫలమైయ్యాయని విమర్శించారు.నాడు ప్రభుత్వరంగ సంస్థలన్ని ప్రభుత్వ అధీనంలో ఉండగా, నేడు కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి అప్ప జేపుతూ ప్రజలకు చెందవలసిన సహజ వనరులతో పాటు ప్రజా ధానాన్ని కార్పొరేట్లకు దోచిపెడుతుందని విమర్శించారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలు అనేక హామీలతో అధికారంలోకి వచ్చి, ప్రజలను దగా చేస్తుందన్నారు. ప్రజా వ్యతిరేక విధానాలు పాలక ప్రభుత్వాలపై తిరుగుబాటు చేయవలసిన సమయం ఆసన్నమైందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి కురిమేటి యాదయ్య, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, రాచకొండ కనకయ్య,బండి రవి, దొండ నాగరాజు, అన్నవరం నారాయణ,బండి రాజు, దొండ యాదయ్య, దామేర అంజయ్య, చిరుమర్తి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.


# ఎసిబి వలలో అవినీతి తిమింగలం

- 20,000 లంచం తీసుకుంటూ పట్టుబడ్డ పంచాయతీ కార్యదర్శి శరత్ కుమార్



**మహేశ్వరం మే 6 వార్త వేదిక సూర్య :** రంగారెడ్డి జిల్లా తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామంలో పంచాయతీ కార్యదర్శి గా విధులు నిర్వహిస్తున్న కార్యదర్శి ఎం శరత్ కుమార్, 20000 లంచం తీసుకుంటుండగా ఎసిబి రంగారెడ్డి డిఎస్పి ఏపీ ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో దాడులు నిర్వహించి అతన్ని అదుపులోకి తీసుకున్నారు. డీఎస్పీ ఆనంద్ కుమార్, తెలిపిన వివరాల ప్రకారం వెల్జాల్ సెక్రటరీ ఎం.శరత్ కుమార్ విషయాలను మీడియాతో వెల్లడించారు.ఒక వ్యక్తి ప్లాట్‌లో పేరు మార్పిడి అనంతరం తమ వద్ద 30.వేలు డిమాండ్ చేసి 20వేలు ఇస్తుండగా ఎసిబికి రెడ్ హ్యాడెండ్‌గా పట్టుబడ్డాడని తెలిపారు. వారిని అదుపులోకి తీసుకొని కోర్టులో హాజరు పరుస్తామని తెలిపారు.

# నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య



**రామన్నపేట,మే 6 (వార్త వేదిక సూర్య):** బుధవారం రామన్నపేట మండలం నీర్నాముల గ్రామానికి చెందిన సురివి సత్తయ్య కుమార్తె వివాహము రామన్నపేట పట్టణ కేంద్రంలోని జేపీ గార్డెన్ లో జరగింది.ఈ వివాహమునకు మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పల్లి వాడ సర్పంచ్ కంభంపాటి శ్రీనివాస్, నాయకులు ఆవుల నరేందర్,బొల్లం సతీష్ ఆవుల శ్రీధర్,ఆవుల భగవంతం, యాదయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.








# కళ్యాణలక్ష్మి నిరుపేదలకు వరం

- ఎమ్మెల్యే సామేల్

**మోత్కూరు, మే 06 ( వార్త వేదిక సూర్య):** కళ్యాణ లక్ష్మి నిరుపేదలకు ఒక వరం లాంటిదని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ అన్నారు.బుధవారం ఎంపీడీవో కార్యాలయంలో మోత్కూరు,అడ్డగూడూరు మండలాలకు చెందిన కళ్యాణ లక్ష్మి,షాదీ ముబారక్ 30 లబ్ధిదారులకు ఎమ్మెల్యే చెక్కులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత బారాస ప్రభుత్వ హాయంలో పేదల సంక్షేమాన్ని విస్మరించి కెసిఆర్ రాష్ట్రాన్ని 8.11( 8లక్షల11 వేల) అప్పుల కుప్పలుగా చేశారని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి రెండున్నర ఏళ్లలోనే పేదలకు సన్న బియ్యం, ఇల్లు లేని నిరుపేదలకు ఇందిరమ్మ 200,గృహజ్యోతి యూనిట్ల వరకు విద్యుత్ అందిస్తున్నామని తెలిపారు. మహిళల దీవెనలతోనే రాష్ట్ర ప్రభుత్వం నడుస్తుందని,తన గెలుపుకు కూడా మహిళల కీలకపాత్ర పోషించారని పేర్కొన్నారు.

ఈ కార్యక్రమంలో మోత్కూరు,అడ్డగూడూరు తహాశీల్దార్లు పి.జ్యోతి, శేషగిరిరావు,ఎంపీడీవో బాలాజీ, మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లు, వైస్ చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమ నర్సయ్య,పిఎసిఎస్ చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయుటకు చర్యలు

- ఎమ్మెల్యే సామేల్

**మోత్కూరు మే 06 ( వార్త వేదిక సూర్య):** ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయుటకు రాష్ట ప్రభుత్వం చేస్తుందని తుంగతుర్తి శాసన సభ్యులు మందుల సామేల్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ప్రజాపాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల. కార్యాచరణలో భాగంగా బుధవారం సింగిల్ విండో కార్యాలయం వద్ద పిఎసిఎస్, వ్యవసాయ మార్కెట్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు వేదిక వారోత్సవాలలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా రైతులు కల్పించుకొని మాట్లాడుతూ నెలరోజుల నుంచి ధాన్యాన్ని మార్కెట్ లో ఎండకు ఎండుతున్నాయి ,అకాల వర్షాలకు తడుస్తున్నాయని తద్వారా తాము త్రీవంగా నష్టపోతున్నామని ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. ఈ విషయాన్ని వెంటనే ఎమ్మెల్యే జిల్లా కలెక్టర్ కు తన చరవాణి ద్వారా మోత్కూరు లో ఉన్న ధాన్యాన్ని వెను వెంటనే కొనుగోళ్లను చేసే విధంగా చర్యలు తీసుకోవాలని కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. రైతులు తడిసిన వడ్లు కాకుండా ఎండిన వడ్లను తాలు తీసిన తర్వాత కూడా 17% తేమ ఉంటనే రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తున్న మద్దతు ధర రూ 2389 పొందవచ్చని అన్నారు. ఈ వేసవిలో హమాలీల కొరత కొంత ఏర్పడిందన్నారు. రైతులు ధాన్యాన్ని అమ్ముకునేం దుకు అధైర్య పడకుండా దళారులకు అమ్మి మోసపోదని సూచించారు. ఈ కార్యక్రమానికి పిఎసిఎస్ చైర్మెన్ పేలపూడి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో తహాశీల్దార్ పి.జ్యోతి, ఎంపీడీవో బాలాజీ,మున్సిపల్ కమీషనర్ కే సతీష్ కుమార్ ఏవో వడ్డేమాన్ కీర్తి,మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ నూనెముంతల విమల వెంకటేశ్వర్లుగౌడ్,వైస్ చైర్మెన్ లింగాల నర్సిరెడ్డి,మున్సిపల్ చైర్ పర్సన్ గడ్డం స్వప్న సోమనర్సయ్య, పిఎసిఎస్ వైస్ చైర్మెన్ కాళి పద్మ మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పన్నాల శ్రీనివాసరెడ్డి,



మహ్మద్ సమీర్ కౌన్సిలర్లు కారుపోతుల వెంకన్న, కురిమిళ్ళ ప్రమీల, మెంట రమణ, డిసిసి కార్యదర్శి అవిశెట్టి ఆవిలిమల్లు, మాజీ ఉపాధ్యక్షులు పైళ్ల సోమిరెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు తండ సత్తయ్య, సూదగాని పాండు,బయ్యని రాజు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రసాద్ శుక్లని కలిసిన మాజీ సర్పంచ్ కాసుల సురేష్

**మహేశ్వరం, మే 06, వార్త వేదిక సూర్య :** తెలంగాణ రాష్ట్ర గవర్నర్ శివ్ ప్రసాద్ శుక్ల ని రాజ్ భవన్ లో మర్యాదపూర్వకంగా సిరిగిరిపురం మాజీ సర్పంచ్ కాసుల సురేష్ కలవడం జరిగింది. ఉత్తరప్రదేశ్ రాష్ట్ర హోంగార్డ్ శాఖ మంత్రి సివిల్ డిఫెన్స్ శాఖ మంత్రి జైళ్ల శాఖ మంత్రి ధరంవీర్ ప్రజాపతి వారితోపాటు నిడిగొండ నరేష్ కుమార్ ప్రజాపతి, జాపాల భావన సుధాకర్ మాజీ కౌన్సిలర్ తుక్కుగూడ, కాసుల సురేష్ సిరిగిరిపురం మాజీ సర్పంచ్, జాపాల పూజ హరిబాబు బేగంపేట్ సర్పంచ్, దోనాదుల మహేష్ బొడ్డుపల్లి రవి, ఎగిరిశెట్టి రాజు జాపాల ఈశ్వర్ కుమ్మరి నరేష్ బాచుపల్లి ఉపసర్పంచ్, రావులకోలు నరేష్, శ్రీశైలం ఈ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు.



# పందులు మేకలను రోడ్లపై తిరగకుండా అరికట్టండి



**మోత్కూరు, మే 06 ( వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ పరిధిలోని పందులు, మేకలను రోడ్లపై తిరగకుండా కట్టడి చేయాలని తెలంగాణ వినియోగదారుల సంఘాల రాష్ట్ర కార్యదర్శి పోచం సోమయ్య కోరారు. బుధవారం ఈ మేరకు ఆ సంఘం ఆధ్వర్యంలో మున్సిపల్ కమీషనర్ సతీష్ కుమార్ కు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పందులు మేకల పెంపకం యజమానులు కాపలా లేకుండా రోడ్లపైకి, గృహాలను సమూహం, వ్యవసాయ క్షేత్రాలలో తిరగడం వల్ల ఇంటి ఆవరణంలో పెంచుకున్న మొక్కలు, వ్యవసాయ క్షేత్రాలలో పంటలు కల్లాలలో ఆరబోసిన ధాన్యం తినడంతో ఒకప్రక్క ప్రజలు మరో ప్రక్క వ్యవసాయ దారులకు త్రీవ నష్టం జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయంపై పలుమార్లు యజమానులు దృష్టికి తీసుకెళ్లిన ఫలితం లేదన్నారు. ఇప్పటికైనా ఈ పందులు మేకల పెంపకదారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని కమీషనర్ కోరగా ఆయన సానుకూలంగా స్పందించినట్లు సోమయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయన వెంట స్థానికులు ఇంద్రాల బిక్షం, కిరణ్ కుమార్ తదితరులు ఉన్నారు.




Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**